తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
28 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :


# సింగరేణి కార్మికులకు 25శాతం ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలి

- ○ 12వ వేతన కమిటి ఏర్పాటు చేయాలి..
- ○ సింగరేణిలో ఇంటర్నల్ రిక్రూట్‌మెంట్ ప్రారంభించాలి..
- ○ హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్..

గోదావరిఖని, జనంసాక్షి : కోల్ ఇండియా యాజమాన్యం 12వ వేతన ఒప్పందానికి ముందుగానే బొగ్గు గని కార్మికులకు 25శాతం శాతం ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ డిమాండ్ చేశారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.11వ వేతన ఒప్పందంపై స్పష్టత లేకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కోల్ ఇండియా, జెబిసిసిఐ సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో 12వ వేతన కమిటీ ఏర్పాటు చేసి 25శాతం ఇంటీరియం రిలీఫ్, పెండింగ్ బకాయిలను చెల్లించాలని రియాజ్ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు వచ్చిన నికర లాభాల్లో కార్మికులకు 35శాతం వాటా,సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 10శాతం లాభాల వాటా చెల్లించాలని కోరారు.సింగరేణిలో క్లరికల్ పోస్టులు భర్తీ చేయాలని రియాజ్ కోరారు.దాదాపు 1000 క్లరికల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.సింగరేణి యాజమాన్యం ఇంటర్నల్ పరీక్షల ద్వారా ఖాళీలను భర్తీ చేయాలన్నారు.సెప్టెంబర్ 30వ తేదీ వరకు చూస్తామని,లేనట్లయితే టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సింగరేణి యాజమాన్యాన్ని రియాజ్ హెచ్చరించారు.గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ),ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టీయూసీ) సింగరేణి యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నాయన్నారు.గుర్తింపు సంఘం కాలపరిమితి పూర్తయ్యిందని, తక్షణమే సింగరేణి యాజమాన్యం ఎన్నికలు నిర్వహించాలని రియాజ్ డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడా కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తుందన్నారు.ఇది సరైన విధానం కాదని పేర్కొన్నారు.అదే విధంగా సింగరేణిలో 190-240 మస్టర్లు నిండిన కార్మికులను పర్మినెంట్ చేయాలని రియాజ్ అన్నారు.గతంలో 100 మస్టర్లకే పర్మినెంట్ విధానం ఉండేదని, దాన్ని యాజమాన్యం తీసేసిందన్నారు.యాజమాన్యానికి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు వంతపాడుతు న్నాయన్నారు.ఇలాంటి చర్యలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు ఆరెల్లి పోచం,నాయకులు బండారి రాజలింగం,డేగల వరప్రసాదరావు, నాగేంద్రకుమార్,చీరాల రాజేష్,దొంతమల్ల నరసయ్య, కొమురయ్య,రామచందర్, గట్టు స్వామి, తిరుపతి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




# గణపతి నిమజ్జనోత్సవంలో విధులు నిర్వహించలేం

- సింగరేణి అధికారులకు వినతిపత్రాలు - ఆర్‌జీ-1 ఏరియా ఎంవీ డ్రైవర్ల ఉద్ఘాటన



గోదావరిఖని, జనంసాక్షి : గత సంవత్సరం ఎంవీ డ్రైవర్‌పై చెన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ దాడిని నిరసిస్తూ రామగుండం-1 ఏరియా ఎంవీ డ్రైవర్లు ఈ సంవత్సరం గణపతి నిమజ్జన విధుల నిర్వహించలేమని సింగరేణి అధికారులకు గురువారం మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు ఎంవీ డ్రైవర్లు మాట్లాడారు.గత కొన్ని సంవత్సరాలుగా గణపతి నిమజ్జనంలో వసతులు, సౌకర్యాలు లేకున్నా సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు క్రేన్ ద్వారా నిమజ్జనం విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.గత సంవత్సరం ఎంవీ డ్రైవర్ గండు శ్రావణ్‌పై సీఐ బన్సీలాల్ బూతులు తిడుతూ..విచక్షణ రహితంగా కొట్టారని గుర్తు చేశారు.ఈ ఘటనపై సింగరేణి యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా..ఇప్పటి వరకూ పోలీసు అధికారులు కానీ, సింగరేణి ఉన్నతాధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఏంవీ డ్రైవర్లకు అభద్రత భావం నెలకొందని పేర్కొన్నారు.ఈ సంవత్సరం గణపతి నిమజ్జనం వస్తున్నందున మాపై కూడా దాడులు జరుగుతాయనే భవనలో ఎంవీ డ్రైవర్లు ఉన్నట్టు వారు తెలిపారు.రక్షణ,భద్రత లేని నిమజ్జనం విధులు నిర్వహించలేమని రామగుండం-1లోని ఎంవీ డ్రైవర్లు అన్ని గనులు, ఏరియా వర్క్‌షాప్, ఓసీ సీహెచ్‌పీలకు మెమోరాండం ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంవీ డ్రైవర్లు పల్లే శ్రీనివాస్, నాగుల శంకర్, వెంకన్న, శంకర్, వెంకటస్వామి, మధుకర్, కే.మహేష్, జోసేఫ్, మోహన్, నర్సింగ్, సీహెచ్ మహేష్, శ్రావణ్, ప్రవీణ్, నరేష్, కుమారస్వామి, రవి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## జీడీకే-1 సీహెచ్‌పీలో ఎనర్గో-ప్లా ఫీడర్లు ప్రారంభించిన జీఎం..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి రామగుండం ఏరియా-1పరిధి జీడీకే-1 సీహెచ్‌పీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనర్గో-ప్లా ఫీడర్లను ఆర్‌జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్, జీఎం (ఈఅండ్ ఎం) సీహెచ్‌పీ ఎస్‌వి రామమూర్తితో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముందుగా జీడీకే-1 సీహెచ్‌పీ హెచ్ఓడీ పైడేశ్వర్ ముఖ్యఅతిథులకు స్వాగతం పలికారు. జీడీకే-1 సీహెచ్‌పీలో రవాణా, ఇతర కార్యకలాపాల వివరాలను తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఎనర్గో-ప్లా ఫీడర్ల వినియోగంతో భవిష్యత్తులో రాక్ లోడింగ్ సమయాన్ని గణనీయంగా తగ్గించడం, డామరేజ్ చార్జీలను కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నూతన సాంకేతిక పరికరాలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు మడ్డి ఎల్లయ్య, ఏజీఎం కాశీ విశ్వే శ్వరరావు, రంగు శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, పిట్ సెక్రటరీ బండి మల్లేశం,ఈఈ గద్దం శ్రీనివాస్, ఓఎస్ వేణు, ఫోర్‌మెన్లు రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్లు నరేందర్, సతీష్‌కుమార్, ఇతర యూనియన్ నాయకులు, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణతోనే బంగారు భవిష్యత్తు

- ○ రాఖీ వేడుకల్లో మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ



సుల్తానాబాద్,ఆగస్టు 27(జనంసాక్షి) : బాలికల రక్షణ, విద్య, సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం సుల్తానాబాద్‌లోని ఓల్డ్ ఏజ్ హోమ్, వికలాంగుల పాఠశాల, చిల్డ్రన్ హోమ్‌తో పాటు పలు సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో రాఖీ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడుతూ రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) అన్నది అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని తెలిపారు. రాఖీ కట్టడం ద్వారా కేవలం అన్నాచెల్లెళ్ల బంధాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో మహిళలు, బాలికల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలనే సందేశాన్ని కూడా చాటవచ్చన్నారు.బాలికలను భారంగా కాకుండా బాధ్యతగా, భవిష్యత్తు తరాల నిర్మాణకర్తలుగా చూడాలని ఆమె సూచించారు. ప్రతి బాలికకు సమాన విద్యావకాశాలు కల్పించి, చిన్న వయసులో వివాహాలు జరగకుండా అడ్డుకోవడంతో పాటు, బాలికలపై హింస, వివక్ష, బాల కార్మికత్వం వంటి సమస్యలను నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.బాలికల విద్యకు ప్రభుత్వాల అండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక సాధికారత కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని దయా అరుణ వివరించారు. బేటీ బచావో - బేటీ పడావో ద్వారా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యం లో బాలికల పట్ల సమాజ దృక్పథంలో మార్పు తీసుకురావడంతో పాటు వారి విద్య, సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.బాలికలు పాఠశాల విద్యను మధ్యలోనే నిలిపివేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉన్నత విద్య వరకు చదివించాలని సూచించారు. ఆడపిల్ల చదువుకుంటే ఒక కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అలాగే బాలికలు,మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, రక్షణ వ్యవస్థలు, మహిళా సాధికారత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. బాలికలకు తమ హక్కులు, ప్రభుత్వ సహాయ పథకాల గురించి అవగాహన ఉండటం ఎంతో అవసరమన్నారు.“బాలికను కాపాడుదాం.. బాలికను చదివిద్దాం.. బాలిక ఎదుగుదలకు బాటలు వేద్దాం. విద్యతోనే బాలిక ఆత్మవిశ్వాసాన్ని పెంచి, స్వయం సమృద్ధి సాధించేలా చేయాలి” అని దయా అరుణ పిలుపునిచ్చారు.రాఖీ వేడుకల్లో భాగంగా చిన్నారులు, విద్యార్థినులు పరస్పరం రాఖీలు కట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు. పండుగ సందర్భంగా ప్రేమ, ఆప్యాయత, బాధ్యత, సమానత్వం వంటి విలువలను పిల్లలకు వివరించారు. బాలికల సంరక్షణ, విద్య, భద్రతపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత, కేడర్ ఎన్జీవో ఆఫీసర్ సతీష్, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నరేద్ర స్వామితో పాటు సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.బాలిక సురక్షితంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుంది.. బాలిక విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుంది.. బాలిక సాధికారత సాధిస్తే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుంది అనే సందేశంతో రాఖీ వేడుకలు కొనసాగాయని జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ వివరించారు.

# 38వ వార్డులో సార్ అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27( జనం సాక్షి)**జిల్లా కేంద్రంలోని 38వ వార్డులో సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు సార్ ప్రక్రియ, ఓటరు జాబితాలో వివరాల పరిశీలన, అవసరమైన మార్పులు--సవరణలపై అవగాహన కల్పించారు .చైర్పర్సన్ మాట్లాడుతూ సార్ ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ ఓటరు జాబితా వివరాలను సరిచూసుకుని, ఏవైనా తప్పులు ఉంటే అవసరమైన మార్పులు, సవరణలు చేసుకునేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.సార్ పత్రాలు నింపే సమయంలో జరిగిన పొరపాట్లు లేదా ఓటరు జాబితాలో వివరాలు సరిగా లేకపోవడం వంటి కారణాలతో కొంతమంది పేర్లు ముసాయిదా జాబితాలో కనిపించకపోవచ్చని పేర్కొన్నారు. అలాంటి వారికి దీూలు నోటీసులు అందించినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం



లేదన్నారు. ప్రభుత్వం గుర్తించిన 16 రకాల పత్రాల్లో తమ వద్ద అందుబాటులో ఉన్న ఏదైనా గుర్తింపు పత్రాన్ని అధికారులకు చూపించి, తమ ఓటు వివరాలను సరిచేసుకోవచ్చని సూచించారు అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు కూడా అనవసరంగా తొలగించబడదని, ప్రతి ఓటరుకు తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేసి వివరాలను సరిచేసుకునే అవకాశం ఉంటుందని చైర్పర్సన్ స్పష్టం చేశారు. ప్రజలు సార్ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఫ్రాదీూ సాయి కిరణ్, కో-ఆప్షన్ సభ్యురాలు గొనె సునీత శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, బీసీ సంఘం అధ్యక్షుడు నీల నాగరాజు, నాయకులు అమీర్, స్థానిక ప్రజలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 జనం సాక్షి** : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయ సహకారాల విషయంలో ఎలాంటి జాప్యం జరుగకుండా చూడాలన్నారు. కేసుల సత్వర పరిష్కారం కోసం రెవెన్యూ, తదితర శాఖల కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన




నివేదికలను, లేఖలను అందజేయాలని సూచించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చూడాలని సూచించారు.ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని, దళిత, గిరిజన వర్గాల ప్రజల హక్కులపై వారికి అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జీవనాధారం కోసం ప్రభుత్వం అందజేసిన అసైన్డ్ భూములను ఎవరైనా కబ్జా చేసినట్లైతే తమ దృష్టికి తేవాలని, బాధితులకు భూభారతి చట్టం ద్వారా న్యాయం జరిగేలా కృషి చేస్తామని కలెక్టర్ సూచించారు. కాగా, గ్రామాలలో సాంఘిక బహిష్కరణలు వంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి రజిత, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు ప్రకాష్, శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు

**మెట్‌పల్లి, ఆగస్టు 27(జనం సాక్షి )**మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి నర్సింగ రావు వారి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రక్షాబంధన్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా మహిళా సోదరీమ ణులు జువ్వాడి నర్సింగ్ రావు, మెట్ పల్లి మున్సిపల్ కమీషనర్ ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను జువ్వాడి భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు గారు మహిళా సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు,కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనం సాక్షి )**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు గారి నాయకత్వంలో మాచారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఎన్నికైన మాలోత్ నౌసే లాల్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం, రైతులకు ఉచిత విద్యుత్ మొదలు పెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతును రాజు లాగా చూడాలనేదే ప్రభుత్వ ద్వేయమని అన్నారు. రైతులకు అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు తమ పరిష్కారాలను కృషి చేయాలని సూచించారు. చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు మహమ్మద్ షబ్బీర్ రెడ్డి గారికి, మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 జనం సాక్షి** : సోదర భావానికి ప్రతీక అయిన రక్షా బంధన్ (రాఖీ పండుగ) పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ప్రభుత్వ సలహా దారు పి. సుదర్శన్ రెడ్డి , కలెక్టర్ భవేష్ మిశ్రా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ందరూ రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివి రిసేలా ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తమ సోదరీమణు లకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని గుర్తు చేశారు."రాఖీ" కుటుంబ బంధాలను బలోపేతం చేసే వారధి అని అన్నారు. మహిళలకు భద్రత, గౌరవం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని, కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని, ప్రేమానురాగాలను చాటే ఈ పర్వదినం మన సంస్కృతి, ఔన్నత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సోదరభావంతో, ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే ఈ వేడుక భారతీయ సాంప్రదాయాల గొప్పదనాన్ని యావత్ ప్రపంచానికి చాటుతుందన్నారు. రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయతను మరింతగా పెంపొందించాలని వారు ఆకాంక్షించారు.

# అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 జనం సాక్షి :** అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ జరగని వారికి, పేరు, వయసు వంటి అంశాలలో వ్యత్యాసం కలిగి ఉన్న ఓటర్లకు హియరింగ్ కు రావాలని కోరుతూ బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిజామాబాద్ నగరంలోని 19వ డివిజన్ పరిధిలో గల కంటేశ్వర్ లో సిబ్బంది ఇంటింటికి తిరిగి నోటీసులు అందిస్తున్న విధానాన్ని నిశితంగా పరిశీలన జరిపారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బీ.ఎల్.ఓ, సూపర్వైజర్లు అందుబాటులో ఉన్నారా లేదా అన్నది గమనించారు. వారు విధులు నిర్వర్తిస్తున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు ఎంతమందికి నోటీసులు అందించారు, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సి ఉన్నది, పోలింగ్ కేంద్రం



పరిధిలో మ్యాపింగ్ జరగని ఓటర్లు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ అవసరం ఉన్న ఓటర్ల ఇంటింటి స్వయంగా వెళ్లి నోటీసులు అందించాలని, సూచించిన సమయానికి ఒకవేళ వారు రాలేకపోతే మరోమారు నోటీసు ఇవ్వాలని సూచించారు. నోటీసు అందించే సమయంలోనే ఎవరైనా ఓటర్లు ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే వాటిని స్వీకరించవచ్చని అన్నారు. నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బీ.ఎల్.ఓ సూపరింటెండెంట్ మురళి, బీ.ఎల్.ఓ లావణ్య తదితరులు ఉన్నారు.

# రహదారి భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 27 (జనం సాక్షి)**జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను మరింత పటిష్టంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారుల ను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసరమైన రహదారి భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లను తప్పనిసరిగా పాటించేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.జాతీయ రహదారుల వెంబడి అనధికారికంగా నిర్వహిస్తున్న అక్రమ ధాబాలు, రహదారి భద్రతకు అవరోధంగా ఉన్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. రహదారులపై



వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రమాదాలను తగ్గించేం దుకు రహదారుల పరిస్థితి, ప్రమాదకర మలుపు లు, అవసరమైన సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతతో పాటు పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు .సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఆర్అండ్‌బీ ఈఈ అజ్మీరా రామ, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ప్రసన్న, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజతో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నోటీసులు అందుకున్న ఓటర్లు గడువులోగా ధృవపత్రాలు సమర్పించాలి

**ఎల్లారెడ్డి/గాంధారి, కామారెడ్డి జిల్లా ప్రతినిధిఆగస్టు 27 (జనం సాక్షి)**ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం తనిఖీ చేశారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 10వ వార్డు, గాంధారి మండలం చాడ్మల్ గ్రామంలోని హియరింగ్ కేంద్రాలను సందర్శించిన ఆమె, ఓటర్లకు అందుతున్న సేవలు, నోటీసులు అందుకున్న వారి వివరాలు, ధృవపత్రాల సమర్పణ, హియరింగ్ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా సంబంధిత ధృవపత్రాలను హియరింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఓటర్లు తమ అభ్యంతరాలు, ఆధారాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్పించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.హియరింగ్ తేదీలపై ఓటర్లకు ముందస్తు సమాచారం అందేలా



సంబంధిత గ్రామాల్లో దండోరా వేయించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్ని మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో ఎల్లారెడ్డి ఆర్డీవో రొడ్డ ప్రభాకర్,సంబంధిత సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనంసాక్షి)**వేములవాడ మున్సిపల్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా నిర్వహించారు. ప్రేమ, ఆప్యాయత,సోదరభావం, పరస్పర గౌరవంమరియు బాధ్యత వంటి విలువలను విద్యార్థులకు తెలియజేసేలా రాఖీ వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్షాబంధన్ పండుగ యొక్క ప్రాధాన్యతను చాటారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటేష్ లు మాట్లాడుతూ రక్షాబంధన్ వంటి పండుగలు ప్రేమ,ఐక్యత మరియు అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయన్నారు. విద్యార్థులు పరస్పరం గౌరవించుకోవడం, ప్రేమను పంచుకోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.విద్యార్థుల్లో ప్రేమ,ఐక్యత,సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించే సందేశంతో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.

## బాధిత కుటుంబాలకు కొండూరి రవీందర్రావు పరామర్శ



**గంభీరావుపేట, ఆగస్టు 27, జనం సాక్షి:** గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన చిలుక లింగం, బొంతల రమ్య కుటుంబాలను నాబార్డ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు.అనంతరం బాధిత కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట బీఆర్ఎస్ నాయకులు, ఉపసర్పంచ్ శివంది దేవేందర్, మాజీ వార్డు నెంబర్ల ఫోరం అధ్యక్షుడు బండ రమేష్, నాయకులు చిలుక నందం, చిలక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు దిగుతుండగా మహిళకు తీవ్ర గాయాలు



ముత్తారం ఆగస్టు 27(జనంసాక్షి): ఆర్టీసీ బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిన మహిళ కాలుపై బస్సు టైరు ఎక్కడంతో తీవ్ర గాయాలైన ఘటన ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరపల్లిలో చోటుచేసుకుంది.వెంకటేశ్వరపల్లి వద్ద గోదావరిఖని నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును ఆపి ఎడ్ల సునీత అనే మహిళ దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడింది. అదే సమయంలో బస్సు కదలడంతో ఆమె కాలుపై టైరు ఎక్కి వెళ్లింది.దీంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి.విషయం గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు.వెంకటేశ్వరపల్లిలో కొంతకాలంగా అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పలువురు అద్దెకు నివాసం ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు.

## గజసింగవరంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు



**గంభీరావుపేట, ఆగస్టు 27, జనం సాక్షి:** గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామంలో కొండూరి రాధమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీలు ఆనందోత్సాహాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలను గజసింగవరం గ్రామ సర్పంచ్ తిమ్మారెడ్డి విమలా శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ భాను, గజసింగవరం గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, వివిధ పాఠశాలల నుంచి హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**గంభీరావుపేట, ఆగస్టు 27, జనం సాక్షి:** గంభీరావుపేట మండల పరిధిలోని ధమ్మన్నపేట (మోడల్ స్కూల్) పాఠశాలలో బాలికల వసతి గృహంలో అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు ఎంఈఓ గంగారం తెలిపారు. ఈ పోస్టుకు స్థానిక మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను ఎంఆర్సీ గంభీరావుపేటలో స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ: సెప్టెంబర్ 1, 2026 ఉదయం 10 గంటల నుంచి సెప్టెంబర్ 3, 2026 సాయంత్రం 4:30 గంటల వరకు కొనసాగుతుందని వెల్లడించారు. అర్హత కలిగిన స్థానిక మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు.

## ఓటరు జాబితా సవరణకు గ్రామసభ



**గంభీరావుపేట, ఆగస్టు 27, జరం సాక్షి:** ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో గురువారం సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అధికారులు దగ్గరుండి పర్యవేక్షించి, ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామసభను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని, తప్పులు ఉంటే సకాలంలో సవరణ చేయించుకోవాలని కోరారు. గజసింగవరం గ్రామంలోని రెండు బూత్‌ల పరిధిలో సుమారు 1,685 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 280 తప్పులు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీటిని సరిచేసేందుకు గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించారు.

# మన హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది



**గోదావరిఖని, జనంసాక్షి :**మన ఓటు – మన హక్కు , మన హక్కుని కాపాడుకోవడం మన భాధ్యతని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సర్ ప్రక్రియ లో భాగంగా గురువారం వివిధ డివిజన్లలో నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47 వ డివిజన్ చంద్రబాబు కాలనీలో నిర్వహించిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో 2,13,990 ఓట్లు ఉంటే, ముసాయిదా ఓటరు జాబితాలో 1,83,233 ఓటర్ల పేర్లు మాత్రమే ప్రచురితమయ్యాయని దాదాపు 30 వేల ఓట్లు గల్లంతయ్యాయని అన్నారు. నో మ్యాపింగ్ కింద 5,500 మందికి, అనామలీస్ కింద అంటే పేర్లలో అక్షర దోషాలకు సంబంధించి 49,034 మందికి, అంతా కలిపి దాదాపు 55 వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ అయ్యాయని అన్నారు. ఈ నోటీసులకు ఆధారంగా అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఓటు కాపాడుకోవాలని అన్నారు. అలాగే సెప్టెంబర్ 16, 2026 నారికి 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం – 6 ఇచ్చి కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవాలని అన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం – 7 ఇతర వివరాలలో తప్పులు ఉంటే ఫారం – 8 పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే బి ఎల్ ఓ లను ,వార్డు అధికారులను సంప్రదిం చాలని అన్నారు. స్పందించకుంటే తనకు సమాచా రం ఇవ్వాలని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు కూడా తప్పి పోకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ సర్ నోటీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. నోటీసులు అందిన ప్రతి ఒక్కరు, అందులో పేర్కొన్న తేదీ, సమయానికి విచారణాధికారి (హియరింగ్ ఆఫీసర్) ముందుకు హాజరుకావాలని అన్నారు. ఈ సభలో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , రామగుండం మండల తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫరీద్‌పేట్‌లో అక్రమాలపై డీఎల్పీఓ విచారణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామంలో మాజీ సర్పంచ్ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిధుల దుర్వినియోగం, అవినీతి అంశాలతో పాటు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా చేపట్టినట్లు ఫిర్యాదు అందిన గృహ నిర్మాణంపై గురువారం అధికారులు విచారణ చేపట్టారు. గత ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి డీఎల్పీఓ శ్రీనివాస్, ఎంపీఓ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు, సంబంధిత పత్రాలను పరిశీలించారు. మాజీ సర్పంచ్ హయాంలో సుమారు రూ. 13 లక్షల గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు వచ్చిన ఫిర్యాదుపై అధికారులు వివరాలు సేకరించారు. సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని డీఎల్పీఓ శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుమారు మూడేళ్లుగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా గృహ నిర్మాణం చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, వార్డు సభ్యురాలు దేవోల్లా ప్రత్యూష ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, సదరు గృహ నిర్మాణానికి గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి జారీ కాలేదని కార్యదర్శి తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా నిర్మించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గృహానికి నిబంధనల ప్రకారం వెంటనే అనుమతి పొందడంతో పాటు, గత మూడు సంవత్సరాలుగా చెల్లించాల్సిన ఇంటి పన్నును గ్రామపంచాయతీలో జమ చేయించాలని సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు దేవోల్లా రాములు తదితరులు, గ్రామ ప్రజలు, యువత డిమాండ్ చేశారు. గ్రామంలో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కామారెడ్డి పట్టణంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనం సాక్షి)**పట్టణంలో బ్రహ్మా కుమారీస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులకు రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించిన బ్రహ్మా కుమారీస్ సభ్యులు, ఆత్మిక స్మృతి తిలకాన్ని దిద్ది రాఖీలు కట్టారు. రక్షా బంధన్ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు. భగవంతుని రక్ష అందరికీ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. రాఖీ కట్టడంతో పాటు స్వీట్లు అందజేసి, జీవితంలో మాధుర్యతను పెంపొందించుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారికి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డీసీసీ జిల్లా జనరల్ సెక్రటరీ జూలూరు సుధాకర్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, బండారి శ్రీకాంత్, హిమ్రోస్, పందు శ్రీకాంత్, రాహుల్ శశి పాల్గొన్నారు. అలాగే బ్రహ్మా కుమారీ జయ దీదీ, బ్రహ్మా కుమార్ అనిల్ భాయ్, బ్రహ్మా కుమారీలు గంగ బహెన్,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాడ్వాయిలో యూరియా కొరతపై రైతుల ఆగ్రహం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27( జనం సాక్షి )**అధిక వర్షాలతో ఇప్పటికే పంట నష్టాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు యూరియా కొరత మరింత ఆందోళనకు గురిచేస్తోంది. యూరియా కోసం యాప్‌లో స్టాక్ కోసం ఎదురుచూసిన రైతులకు స్టాక్ కనిపించిన వెంటనే క్షణాల్లోనే 'నో స్టాక్' కావడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీంతో తాడ్వాయి మండల కేంద్రంలోని కె.కె.వై. రోడ్డుపై రైతులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.అధికారులు ఉదయం 10.30 గంటలకు యూరియా స్టాక్ అందుబాటులోకి వస్తుందని చెప్పడంతో రైతులు మొబైళ్లలో యాప్‌ను తెరిచి వేచి చూశారు. అయితే స్టాక్ కనిపించిన కొద్దిసేపటికే మాయమవడంతో యూరియా తమకు ఎందుకు అందడం లేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రైతు వేదిక నుంచి సొసైటీకి చేరుకుని వ్యవసాయ అధికారులు, సిబ్బందిని నిలదీశారు.యూరియా కొరతపై అధికారులు వివరణ ఇస్తూ.. గతంలో ఎకరాకు రెండు బస్తాల వరకు మాత్రమే బుకింగ్‌కు అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఆ పరిమితి సడలించడంతో ఎక్కువ భూమి ఉన్న రైతులు ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. దీంతో సాధారణ రైతులకు సరిపడా యూరియా అందడం లేదని వివరించారు.రైతుల ఆందోళనతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి, సొసైటీ సీఈఓ నర్సింలు స్పందించి తక్షణమే సరిపడా యూరియా నిల్వలు తెప్పించి రైతులకు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.యూరియా కొరతను వెంటనే పరిష్కరించి పంటలకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా చర్యలు కోరుతున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో ముత్తారం ఎంఈఓ నిర్లక్ష్యం




**ముత్తారం ఆగస్టు (జనంసాక్షి):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు అర్హులైన ఉపాధ్యాయుల ప్రతిపాదనలు గడువులోగా పంపించడంలో ముత్తారం మండల విద్యాధికారి (ఎంఈఓ) నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా విద్యాశాఖ ఈ నెల 18న మార్గదర్శకాలు జారీ చేసి,ఆరు రోజుల్లోగా అంటే 24వ తేదీలోపు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించినప్పటికీ..గడువు ముగిసిన తర్వాత కూడా మండలం నుంచి జాబితా అందలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మండలంలోని అర్హులైన ఉపాధ్యాయులను పరిశీలించి, వారిలో ఇద్దరి పేర్లను ఎంపిక చేసి జిల్లా విద్యాశాఖకు ప్రతిపాదనలు పంపాల్సి ఉంది .ఉపాధ్యాయుల సేవా అనుభవం,ఎస్ఎస్‌సీ ఫలితాలు ,డ్రాపౌట్ల తగ్గింపు, విద్యార్థుల విజయాలు ,మౌలిక వసతుల అభివృద్ధి, హరితహారం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుంది.అయితే ప్రతిపాదనలు పంపాల్సిన చివరి రోజున కంప్లెక్స్ హెచ్ఎంలకు వాట్సాప్ గ్రూపుల ద్వారా జాబితా సిద్ధం చేయాలని ఆదేశించినట్లు సమాచారం .ముందస్తుగా ప్రక్రియ చేపట్టకుండా గడువు చివరి రోజు హడావుడిగా ఎంపికకు చర్యలు చేపట్టడంపై ఉపాధ్యాయ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోం ది.ప్రతిపాదనలు సమర్పించాల్సిన గడువు ముగిసి ఐదు రోజులు గడిచినా జిల్లా విద్యాశాఖకు ముత్తారం మండలం నుంచి జాబితా చేరలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంఈఓ స్థాయిలో జాప్యం ఎందుకు జరిగిందనే దానిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.పారితోషికం కోసమే జాప్యమా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో ఎంఈఓ పారితోషికం ఆశిస్తున్నారనే ప్రచారం, అనుమానాలు ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ కాలేదు. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హత ఆధారంగా ప్రతిపాదనలు పంపాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. గడువు దాటినప్పటికీ ప్రతిపాదనలు ఎందుకు పంపలేదో జిల్లా విద్యాశాఖ అధికారులు విచారించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి



**గోదావరిఖని, జనంసాక్షి** :అంతర్గాం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులతో పాటు సర్ ఫేజ్-2 ప్రక్రియపై ఎమ్మెల్యే మాట్లాడారు.సర్ ఫేజ్-2లో భాగంగా అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓలు) చేపడుతున్న ఓటరు వివరాల పరిశీలన ప్రక్రియకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేలా ప్రజలు ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్మికులకు వెంటనే పనిముట్లు సప్లయ్ చేయాలి



**గోదావరిఖని, జనంసాక్షి** :ఎస్సీ కేఎంఎస్-బిఎంఎస్ రామగుండం-శ్రీ ఉపాధ్యక్షుడు కర్రావుల మహేష్ 2ఏ గని కార్మికులను కలిసి వారి రక్ష బందన్ కట్టి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. ఏరియా లో కోల్ కట్టర్ సపోర్టుమెన్ లైన్ మెన్ తదితర భూగర్భ గని కార్మికులకు పనిముట్లు సప్లయ్ చేయకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆయా క్యాటగిరీలో పనిచేస్తున్న కార్మికులు వయస్సు పైబడిన వారున్నరని యుద్ధం కారణం చెప్పి నెలల కొద్ది కాలయాపన చేస్తున్నారని అలాగే ఎంవి డ్రైవర్లకు షూ క్లాత్ వింటర్ కోట్స్ ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అలాగే భూగర్భగనులలో ఎస్డిఎల్ యంత్రాలను కొనుగోలు చేయాలని తద్వారా ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో 2ఏ పిట్ సెక్రటేరీ తాట్ల లక్ష్మయ్య డివిజన్ కమిటీ సభ్యులు సంగోని సాంబయ్య, పెంచాల వెంకటస్వామి, ఆకుల కోటేష్ , పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేటలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు



**గంభీరావుపేట, ఆగస్టు 27, జనం సాక్షి:** గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో విద్యార్థులతో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని సోదర--సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సోదర--సోదరీమణుల బంధం గొప్పతనం, ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించేందుకు కృషి చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను వివరించారు.

# లక్కారం గ్రామస్థుల వనబోజనాలు



**ముత్తారం ఆగస్టు 27(జనంసాక్షి):** శ్రావణ మాసం సందర్భంగా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గ్రామస్థులు గురువారం వనబోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామదేవతలైన చిన్నయ్య,పెద్దయ్య, భూలక్ష్మి,మహాలక్ష్మి,బొడ్రాయి,పోచమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ ఎంపీపీ,స్థానిక సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ పంజాల కుమారస్వామితో పాటు మాదాసి రమేష్,రాజాబాబు,ప్రసాద్,కొమురయ్య,స్వప్న,రవి, నరేష్,రాంబాబు,రాజయ్య,సంతోష్,రాజా,గట్టు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిమ్మత్ నగర్ ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ



**వీణవంక ఆగస్టు 27(జనం సాక్షి)** వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు రాఖి సెలబ్రేషన్స్ ఎంపీ,యుపిఎస్ హిమ్మత్ నగర్ పాఠశాలలో గురువారం రోజున రాఖి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రాఖీ కట్టుకొని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనము దేశానికి రక్ష అనే నినాదాలతో కార్యక్రమాన్ని ఘనంగా సెలబ్రేషన్ జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది పూర్వకాలంలో తమ భర్తల యుద్ధానికి వెళుతున్న సమయంలో తిరిగి విజయం సాధించి రావడానికి రక్షగా భగవంతునికి పూజించి కడుతారని,ప్రస్తుతం అన్న,తమ్ముళ్లకు అక్క,చెల్లెల్లు సోదర భావంతో రాఖి పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వేణు,రజిత ప్రియాంక,రాధమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**బోయినపల్లి ఆగస్టు 27 (జనం సాక్షి)** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాఖీ పండుగ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూమయ్య మాట్లాడుతూ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులు దర్శనానికి బోటు సేవలు పున ప్రారంభం



బోయినిపల్లి ఆగస్టు 27 (జనం సాక్షి)మండలంలోని వరదవెల్లి శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం బోటు సేవలను చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం గురువారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోటులో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిడ్ మానేరు జలాశయం బ్యాక్‌వాటర్ కారణంతో ఆలయం చుట్టూ భారీగా నీరు చేరడంతో కొన్నాళ్లుగా భక్తులు దర్శనానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిత్య పూజలతో పాటు భక్తుల దర్శనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు బోటు సౌకర్యాన్ని పునరుద్ధరించారు. భక్తుల భద్రత దృష్ట్యా బోటులో లైఫ్ జాకెట్లు సహా అన్ని రక్షణ చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దత్తక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరిన్ని ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనం సాక్షి)** మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతనప్యాక్స్ చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. నూతన పాలకవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలను సకాలంలో అందించడంలో ప్యాక్స్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా తదితర కార్యక్రమాలతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 ( జనంసాక్షి) :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు 2023 జులై 01 నుంచి రెండవ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు/డీఆర్‌లను వెంటనే విడుదల చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపులను కొనసాగించాలని, ప్రతి నెల కనీసం రూ.2,000 కోట్ల మేర నిధులు విడుదల చేయాలని, నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ను పూర్తిస్థాయిలో ఉద్యోగులు ప్రధాన డిమాండ్లు అమలు చేయాలని తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, సిపీఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని దారం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించే ఈ హెచ్ ఎస్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కన్నీటిని తుడిచే బాధ్యత ప్రభుత్వానిదే. ఉద్యోగులను కంటికి రెప్పలా, కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది” అని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సమస్యలపై సానుకూలంగా స్పందించకుండా వాటిని పక్కనపెట్టి ముందుకు సాగుతున్న ధోరణి కనిపిస్తోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో ఉద్యోగుల్లో అసహనం పెరుగుతోందన్నారు. ప్రభుత్వం ఇదే నిర్లక్ష్య ధోరణిని కొనసాగిస్తే, ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన సమరం తప్పదని టీఎన్జీవోస్ సంఘం, టీజీ ఈజేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, ఎడ్ల అరవింద్ రెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, ఉస్మాన్ పాషా, ఈశ్వరయ్య, అశోక్ రావు, ఎండి సలీం, కరుణాకర్ రెడ్డి, ఎలదాసరి లింగయ్య, రామస్వామి, శంకర్, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, రాజేష్ భరద్వాజ్, సుమంత్ రావు, శారద, వరీస్ నవాబు, సతీష్ జనార్ధన్, చంద్రమౌళి, ప్రభాకర్ రావు, కె. రాజు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైర విహారం.. పట్టించుకోని అధికారులు

మోర్తాడ్ ఆగస్టు 27 (జనం సాక్షి) మండల కేంద్రంలో పిచ్చికుక్కల స్వర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి వీధిలో తిరుగుతూ కనిపించిన వారిపై ఒక్కసారిగా దాడి చేయడంతో 13 మందికి గాయాలు మోర్తాడ్ మండల కేంద్రంలో పిచ్చికుక్కల స్వర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారిపై ఒకసారిగా దాడి చేయడంతో 13 మంది గాయపడ్డారు. దీంతో స్థానికులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. కుక్కల దాడిలో ఒక 8 ఏళ్ల బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో 12 మంది క్షేత్రగాతులను మోర్తాడు సిహెచ్ సి కి తీసుకెళ్లారు అక్కడ వైద్యులు వారికి ప్రథమ చికిత్స అందించి యాంటీ రేబిస్ ఇంజక్షన్ చేశారు అధికారుల పై స్థానికులు ఆగ్రహం మోర్తాడ్ లో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రంగా మారుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరించడంతో చిన్నపిల్లలు వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రాణ నష్టం జరిగిన తర్వాత అధికారులు స్పందిస్తారా? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పిచ్చుకలను పట్టుకుని గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు



# అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి) :భారతదేశం పండుగలకు నిలయమని సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో నిర్వహించి నటువంటి ముందస్తు రక్షాబంధన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో రక్షాబంధన్ పండుగకు ప్రత్యేకత ఉన్నదని, మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలుపుతూ సోదర భావాన్ని సైతం పెంపొంది స్తుందని తద్వారా అభివృద్ధి వేగంగా జరుగుతుం దని వారు చెప్పారు. సోదరులు సోదరీమణులకు అండగా నిలుస్తామని ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తారని ఇది గొప్ప సాంప్రదా యమని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ప్రేమ, నమ్మకం, బాధ్యత, అనురాగం, కుటుంబం బంధా లకు ప్రత్యేకమైనదని అని తెలుపుతూ భారతీయ




సంప్రదాయాలు విలువలు, కుటుంబం సంబంధాల గొప్పతనాన్ని చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో సోదర భావాన్ని పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. అన్నయ్య నా అన్నయ్య, అన్నా చెల్లెల అనుబంధం తదితర నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాలలోని అన్నదమ్ములు అక్క చెల్లెలు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు పాఠశాలప్రిన్సిపాలయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండలంలో విబిజిఆర్ఏఎంజి పనుల పరిశీలన

ముస్తాబాద్ ఆగస్టు 27 (జనం సాక్షి)ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీవో) శ్రీ లక్ష్మీనారాయణ వి బి జి ఆర్ ఎం జి, పథకం కింద చేపడుతున్న ఫారం పాండ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన డీఆర్డీవో గారు, రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్లు (నీటి నిల్వ గుంతలు) తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫారం పాండ్ల ద్వారా వర్షపు నీటిని భూమిలో నిల్వ చేసుకోవడంతో భూమిలో తేమ శాతం పెరిగి, పంటలకు అవసరమైన నీటి లభ్యత మెరుగుపడి, పంటల దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భూమిలో మొక్కలు నాటే కార్యక్రమంలో డీఆర్డీవో గారు పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.తదుపరి ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని



అధికారులకు సూచించారు.అనంతరం ముస్తాబాద్, గూడెం గ్రామాల్లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల యూనిఫారాల కుట్టు పనులను డీఆర్డీవో గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యూనిఫారాల కుట్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీఎం రవీందర్, ఎంపీడీవో లచ్చాలు, ఏపీవో ఆనందమోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సాయి కృష్ణ క్షేత్ర సహాయకులు స్వామి, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



రుద్రంగి, ఆగస్టు 27 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుష్పలత,ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య, వార్డు సభ్యులు,నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్పుకు రాఖీ కట్టిన కృష్ణవేణి విద్యార్థులు



రుద్రంగి ఆగస్ట్ 27 ( జనం సాక్షి) మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినులందరూ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి సోదర, సోదరీ భావాన్ని చాటుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, రుద్రంగి సర్పంచ్ గండి నారాయణకు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్యకు, సీఐ రవీందర్ కు, రుద్రంగి ఎస్ఐ మోతీరామ్ కు మరియు పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు



రుద్రంగి ఆగస్టు 27 (జనం సాక్షి)మండల కేంద్రానికి చెందిన మహ్మద్ సదుల్లా, హసీనా , రీమ్సు, హసీనా నాలు గు రోజుల క్రితం కారు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడం బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట గంగం మహేష్, మంచె రాజేశం, కంటే రెడ్డి, దయ్యాల కమలాకర్, దయ్యాల నారాయణ, ఉప్పుటూరి గణేష్, గసికంటి కొండయ్య, నరేష్, గాజె నరేష్ తదితరులు ఉన్నారు.

# రుద్రంగిలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



రుద్రంగి ఆగస్టు 27 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలో గురువారం మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి పుట్ట రవన్న మాదిగ హాజరై మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలను ప్రతి కార్యకర్త పాటించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీ కార్డు ప్రదాత, రేషన్ బియ్యం పెంపు, వికలాంగులకు చేయూత, పింఛన్ల పెంపు వంటి అనేక విజయాలు ఎమ్మార్పీఎస్ పోరాటాల ఫలితంగానే సాధించామని తెలియజేశారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరిగిన చోట, భారత రాజ్యాంగానికి హాని తలపెట్టిన చోట ఎమ్మార్పీఎస్ ముందు వరుసలో ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జి కణపురం లక్ష్మణ్ మాదిగ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీమండల అధ్యక్షులు: సింగారపు గంగాధర్ ,అధికార ప్రతినిధి దయ్యాల రమేష్, ఉపాధ్యక్షులు సావనపెల్లి చిన్నరెడ్డి,కార్యదర్శి లింగంపెల్లి సుదర్శన్,ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బదుగు సంజీవ్, అక్కెనపల్లి నరసయ్య, దయ్యాల గంగరాజు, నేదురి సంజయ్, రోమల అశోక్, అక్కనపల్లి శ్రీనివాస్, సానపల్లి రాజు, ఎలగందుల ఆనంద్, సింగారపు శ్రీకాంత్, దయ్యాల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో భూముల రీ సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్



ఇల్లంతకుంట ఆగస్టు 27(జనంసాక్షి )ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే పనులను అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ గురువారం పరిశీలించారు. రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని పరిశీలించారు.రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, సర్వే నిర్వహించే ముందు రైతులకు తప్పనిసరిగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేష్ అధికారులు పాల్గొన్నారు

## శ్రీ వాణి స్కూల్లో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

ఇల్లంతకుంట, ఆగస్టు 27 (జనంసాక్షి):ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ పండుగ విశిష్టతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఎవిబిపి అక్కెం నాగరాజు, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల్లో సోదరభావం, ఐక్యత, దేశభక్తి వంటి విలువలను పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు.

# మానవాళి మనుగడకు చెట్లను సంరక్షించాలి



సిరికొండ, ఆగస్టు 27(జనం సాక్షి ): పర్యావరణ పరిరక్షణలో భాగంగా సత్యశోధక్ పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం వృక్ష రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్కు దూరంగా ఉంటూ ఆకులు, పువ్వులు, జనపనార వంటి సహజ పదార్థాలతో స్వయంగా రాఖీలు తయారు చేసి పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టారు. చెట్లను నరికివేయకుండా కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.చెట్లకు రాఖీలు కట్టి వాటిని సంరక్షించాలనే ఆలోచనతో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేకంగా నిలిచింది. సహజ పదార్థాలతో రాఖీలు తయారు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై తమకున్న అవగాహనను చిన్నారులు చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ కోట్లాది జీవరాశులకు ప్రాణవాయువును అందించే వృక్షాలను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్యార్థులు చెట్లకు రాఖీలు కట్టాలనే వినూత్న ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. మనిషి అభివృద్ధి పేరుతో చెట్లను నరికివేయడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని, ఫలితంగా ప్రకృతి ప్రకోపాలను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. మానవాళికి, ప్రకృతికి మధ్య అనుబంధాన్ని పెంపొందించే ఉద్దేశంతోనే వృక్ష రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు .కార్యక్రమంలో గ్రీన్ కోర్ ఉపాధ్యాయులు సతీష్, ప్రశాంత్, అంకిత్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

సదాశివనగర్ ఆగస్టు27 (జనంసాక్షి): సదాశివనగర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 19వ సర్వసభ్య సమావేశాన్ని మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలంబాయ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సమాఖ్య కార్యదర్శి రాజమణి, అడిషనల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్డీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని సూచించారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయడంతో పాటు ఫామ్, నాన్ఫామ్ కార్యక్రమాల్లో మహిళా సంఘాలు ముందంజలో ఉండాలని తెలిపారు. మహిళలు రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని, 'గుప్పెడు బియ్యం' వంటి సామాజిక కార్యక్రమాలను నిర్వహించి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు.స్త్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్



మాట్లాడుతూ.. స్త్రీనిధి ద్వారా నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. స్త్రీనిధి యాప్ను వినియోగించి రుణాల చెల్లింపులు సులభంగా చేసుకోవాలని సూచించారు.ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశ అజెండా అంశాలను వివరించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను సభ్యులకు చదివి వినిపించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు.సమావేశంలో వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

# 11వ డివిజన్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి) : కరీంనగర్ నగరంలోని 11వ డివిజన్లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న హాజరయ్యారు. కట్ట రాంపూర్, న్యూ శ్రీనగర్ కాలనీ పార్కులో జరిగిన ఈ సభలో ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రజలకు చదివి వినిపించారు. జాబితాలో తొలగించిన ఓటర్లు, ఆచూకీ లేని వారు, వలస వెళ్లినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. పేరు లేదా ఇతర వివరాల్లో అభ్యంతరాలు, సవరణలు ఉంటే సంబంధిత నోటీసులతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను నిర్ణీత గడువులోగా కళాభారతి వద్ద సమర్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ అనంతరం డివిజన్లోని



లబ్ధిదారులకు కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరూ తమకు అందిన స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందించేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అధికారులు, కాంగ్రెస్ పార్టీ బిఎల్ ఓ లు పాక్స్, సింగిల్ విండో చైర్మన్ కే.శ్రీకాంత్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని పట్టణం మసీదు వాడకు చెందిన కొండ్ర శ్రీనివాస్ కి రూ. 5.00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శ్రీనివాస్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 5.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ



**హుజురాబాద్, ఆగస్టు 27 (జనం సాక్షి)** :సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందని, ఈ పండుగ ఆడపడుచులకు ప్రత్యేకమని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఓసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు పూసల ప్రభావతి రెడ్డి అన్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ సోదరీ సోదరుల ప్రేమానురాగాలకు ప్రత్యేకగా ఇంటిల్లిపాది చేసుకునే ఆత్మీయ వేడుక అన్నారు. సోదరులకు రాఖీ కట్టేందుకు ఈ రోజు కోసం ఎదురు చూస్తారని, అన్నా తమ్ముళ్ల ఇంటికి వెళ్ళడం, లేదా వారే ఇంటికి వచ్చి ఎంతో సంతోషంగా రాఖీని కట్టించుకుంటారు. బంధాలను గుర్తు చేసుకొని బలో పేతం చేసుకోవడానికి ఇదోక మంచి రోజు. విదేశాల్లో ఉన్న సోద రులకు కూడా ఇక్కడి నుంచి రాఖీలను పంపడం వారి బంధానికి ప్రతీక. రాఖీ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని రక్షాబంధన్ శుభాకాంక్షలను తెలియజేశారు.

## సౌదీలో రుద్రంగి వాసి మృతి



**రుద్రంగి, ఆగస్టు 27 (జనం సాక్షి)**ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లిన రుద్రంగి గ్రామానికి చెందిన గడ్డం మోహన్ అక్కడ మృతి చెందారు.జీవనోపాధి కోసం కొంతకాలం క్రితం సౌదీకి వెళ్లిన మోహన్ అక్కడే మరణించినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. దీంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతుని భౌతికకాయాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని తొందరగా స్వదేశానికి వచ్చేటట్లు చూడాలని కుటుంబసభ్యులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# మొక్కలకు రాఖీలు కట్టిన విద్యార్థులు

**సిరికొండ, ఆగస్టు 27(జనం సాక్షి ):** మొక్కల సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు సిరికొండ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో గురువారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఎకో క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన 'వృక్ష బంధన్' కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఆవరణలోని మొక్కలకు రాఖీలు కట్టి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులు పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మొక్కల ప్రాధాన్యతను విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని



తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రకృతి, పర్యావరణంపై బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు .కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎకో క్లబ్ విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ పి పెట్రోల్ బంక్‌లో నకిలీ నోట్ల కలకలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27( జనం సాక్షి** )పిట్లం మండల కేంద్రంలోని (న్యూ ) హెచ్ పి పెట్రోల్ బంక్‌లో నకిలీ కరెన్సీ నోట్లు కలకలం రేపాయి. బుధవారం ఓ వ్యక్తి స్విఫ్ట్ కారులో పెట్రోల్ బంక్‌కు వచ్చి రూ.2,000 విలువైన డీజిల్ పోయించుకున్న అనంతరం రూ.500 చొప్పున నాలుగు నకిలీ కరెన్సీ నోట్లను బంక్ సిబ్బందికి అందించి అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం.నోట్లు నకిలీవని గుర్తించిన బంక్ సిబ్బంది వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పెట్రోల్ బంక్‌లోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించిన పోలీసులు వాహనాన్ని గుర్తించే ప్రయత్నం చేశారు. సీసీటీవీ ఆధారంగా స్విఫ్ట్ కారు మహారాష్ట్రకు చెందినదిగా గుర్తించినట్లు తెలిపారు.నకిలీ నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి, వాటిని ఎవరు సరఫరా చేశారు, వాహనంలో ఉన్న వ్యక్తి ఎవరు అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సీసీటీవీ



దృశ్యాలు, వాహనం వివరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో పెట్రోల్ బంక్ సిబ్బంది, వ్యాపారులు నగదు లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచిస్తున్నారు.

# పంచాయతీరాజ్ ఉద్యోగుల మహాధర్నా విజయవంతం

**చిగురుమామిడి ఆగస్టు 27 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యోగుల మహాధర్నా కార్యక్రమం విజయవంతమైనట్లు పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ కుమార్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ కుమార్ చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా జేఏసీ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,సెక్రెటరీ కాల్ చరణ్ ల నేతృత్వంలో ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా,వినతి పత్రాలు సమర్పించినా,చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు. అనేక న్యాయపరమైన డిమాండ్లు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని వారు ధ్వజమెత్తారు.తీవ్ర జాప్యం జరుగుతున్న రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని,కొత్త వేతన స్కేల్‌ను తక్షణమే వర్తింపజేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న 6డీఏలను వెంటనే విడుదల



చేయాలని,ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని మరలా పునరుద్ధరించాలని,ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ,హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలన్నారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా పంచాయతీ ఉద్యోగుల నుంచి భారీ స్పందన లభించింది.జిల్లా పంచాయతీ అధికారి జగదీష్,మహిళా అధ్యక్షురాలు శారద, సుమంత్ రావులతో పాటు ఎంపీడీవోలు వేణుగోపాల్, రాము,ఎంపీవోలు బండ రాజశేఖర్,సతీష్ పాల్గొని మద్దతు తెలిపినట్లు చెప్పారు.ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.అలాగే పంచాయతీ కార్యదర్శుల యూనియన్ తరఫున గౌరి రమేష్,మనోహర్ రెడ్డి, రేవంత్ రెడ్డి,మహేందర్ రావు,చంద్రశేఖర్,బండ ప్రసాద్,కిరణ్ కుమార్ రెడ్డి, వాహెజ్,మమత,సుస్మిత, లావణ్యలతో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేసినట్లు అజయ్ కుమార్ వివరించారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ అర్బన్, ఆగస్టు 27 (జనంసాక్షి) :**స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎకో ఫ్రెండ్లీ రాఖీల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా వివిధ రంగురంగుల దారాలు, పూసలు, ఇతర అలంకరణ సామగ్రిని ఉపయోగించి అందమైన ఆకృతులలో తయారు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో,పాటలతో అలరించారు విద్యార్థులు పాఠశాల లోని వివిధ తరగతుల విద్యార్థినులు విద్యార్థులకు మధ్య సోదర బంధాన్ని బలోపేతం చేసే విధంగా రాఖి కట్టి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలలో చైర్మన్ డాక్టర్ ఈ .ప్రసాదరావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, ఐక్యత ముఖ్యమైన విలువలను చాటేది ఈ రాఖి పండగ అని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పాఠశాల వాతావరణానికి




ఆనందం, ఉత్తేజాలు అందించడమే కాకుండా విద్యార్థులలో సాంస్కృతిక, సృజనాత్మక అవగాహన కలుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల కు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 27 (జనం సాక్షి)**ఆధ్యాత్మిక చింతనతో, మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని అన్నారు .గురువారం సిరిసిల్ల పట్టణంలోని శ్రీ హరిహం పుత్ర అయ్యప్ప దేవస్థానంలో అయ్యప్ప దేవస్థాన ట్రస్టు ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కోటి కుంకుమార్చన, ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రత కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు.ఐదు రోజులుగా కొనసాగుతున్న కోటి కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. అలాగే ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతంలో పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ



ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, దేవస్థాన ట్రస్టు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుని భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. భగవంతుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు.అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ ట్రస్టులు నిర్వహిస్తున్న ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, గడ్డం నరసయ్య, కూరపాటి శ్రీశైలం, ఆలయ నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల బ్యూరో ఆగస్టు 27 (జనం సాక్షి** మధ్య ప్రేమ,ఆప్యాయత, రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షాబంధన్ పండుగను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి ప్రేమాభిమానాలను పంచుకున్నారు.రక్షాబంధన్ కేవలం రక్త సంబంధం కలిగిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య మాత్రమే ఉండే బంధం కాదని,మన జీవితంలో ప్రేమ,నమ్మకం,రక్షణ, బాధ్యతతో ఏర్పడే ప్రతి అనుబంధాన్ని గౌరవించే గొప్ప పండుగ అని పాఠశాల యాజమాన్యం వివరించింది.పాఠశాల కుటుంబంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,సహ విద్యార్థుల మధ్య కూడా పరస్పర ప్రేమ,గౌరవం, సహాయం మరియు రక్షణ భావన ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు.మనమందరం ఒకే కుటుంబ సభ్యులం, ఒకరికొకరం తోడుగా నిలబడి,ప్రేమతో, ఆప్యాయతతో,బాధ్యతతో ముందుకు సాగాలి అని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని రక్షాబంధన్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.






# ఓటర్ల జాబితా నుండి ఓటరు పేరు తొలగిపోకుండా జాగ్రత్త వహించాలి



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 27 (జనం సాక్షి)** డ్రాప్ లిస్టు నుండి ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని కాంగ్రెస్ పార్టీ బిఎల్ఓ లకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు సూచించారు. సిరిసిల్ల పట్టణంలో డ్రాప్ లిస్టుకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ లిస్టులో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లు ఎలాంటి కారణం చేతనైనా జాబితా నుంచి తొలగిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.పతి బూత్ పరిధిలోని డ్రాప్ లిస్టును పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకుసమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూతు లెవెల్ ఆఫీసర్స్ బి,ఎల్,వో కాంగ్రెస్ పార్టీ బి,ఎల్,ఎ లు ఆడెపు ప్రసాద్, అనబోయిన మల్లేశం, నర్మెట సురేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడం నాగభూషణం, కొలకాని రాజేశం, రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, నర్మెట శంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



మల్లాపూర్, ఆగస్టు27,(జనంసాక్షి)మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో గురువారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాతారం లో సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులను అందచేశారు.ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా,పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటి ఇంటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జీపీ ఓ , ప్రసాద్,పొట్ట సంగీత డీలర్. ఉడుగుల శేఖర్ జంగ దేవతి ముత్యం, ఉప సర్పంచ్ భేతి జగన్, పోతవేణి మహేష్, అచ్చ చిన్న రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



కమాన్ పూర్, ఆగస్టు 27, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ పొనగంటి కుమార్ చేతుల మీదుగా గురువారం నూతనంగా వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఆదివరాహస్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ సాగి శ్రీనివాస్ రావు, జి.పి.ఒ. జ్యోతి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



**రామగిరి, ఆగస్టు 27, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం సుందిళ్ల శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్ గుండెపోటుతో కరీంనగర్ లోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హుటాహుటిన కరీంనగర్ లోని సదరు హాస్పిటల్ కు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. అక్కడి వైద్యులతో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు.. సత్యనారాయణ గౌడ్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని వారికి సూచించారు. మంత్రి వెంట సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పేరపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కమాన్ పూర్, ఆగస్టు 27, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య చేతుల మీద లబ్ధిదారులకు గురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొంగోని సదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ప్రజా పాలన పూర్తిగా జనహితంగా ఉందని రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు యుద్ధప్రాతిపదికన అందించారని అలాగే నూతన టెక్నాలజీ తో స్మార్ట్ రేషన్ కార్డుల సౌకర్యం కూడా కల్పించిందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరుకల పల్లవి, జిపివో అశోక్, వార్డు సభ్యులు, ఆశా, అంగన్వాడీ, వైద్య సిబంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాణాపూర్ లో ఘనంగా వనమహోత్సవం



మంథని, ఆగస్టు 27, (జనంసాక్షి): మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలో గ్రామ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హైబ్రిడ్ మామిడి, సీతాఫలం మొక్కలు సుమారు100 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్శెట్టి నాగమణి మరిన్,వార్డు సభ్యులు కోల శ్రీనివాస్ ,ఎరుకల సాగర్ ,పెండ్లి ప్రవీణ్ ,నంది మౌనిక సురేష్ ,దండుగుల రమేష్ , జిపిఓ దివ్యభారతి, అంగన్వాడీ టీచర్లు వసంత ,రత్నమాల,ఆశ వర్కర్లు లత ,పుష్ప, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ ,సిఏ ప్రబంధ , గ్రామ పెద్దలు మెడగొని రాజయ్య, బోదాసు నరేష్,రేణుకుంట్ల నాగేష్, ధారవేణి ప్రసాద్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్ల ఆత్మీయానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 28 (జనం సాక్షి)** రాఖీపౌర్ణమిని నూలు పౌర్ణమిగా పిలుస్తారు. అన్నా చెల్లెళ్ళ ఆత్మీయ అనుబంధానికి నిదర్శనంగా రాఖీ పౌర్ణమి నిలుస్తుంది, రాఖీ పండుగ ప్రాశస్త్యం పై అనేక ప్రాచీన కథలు ఉన్నాయి. రాఖీ పండుగ రోజున అన్న చేతికి చెల్లె రాఖి కట్టే ఆచార, సాంప్రదాయం కొన్ని శతాబ్దాలుగా వస్తున్నట్లు హైందవం తెలుపుతుంది. ప్రేమ ఆత్మీయతకు నిదర్శనంగా, చెల్లెకు తోడునీడగా కలకాలం అండగా నిలబడతాను, అంటూ చెల్లెకు భరోసా ఇవ్వడానికి అన్న రాకీ ముంజేతికి కట్టించుకుంటాడు. మార్కెట్లో ప్రత్యేక స్వీట్లు అమ్మకం ఈసారి ప్రత్యేకంగా కిరాణం ఇతర షాప్ ల వారు కోవా పేడ సోల్ పాపడా లాంటి స్వీట్లను అమ్ముతున్నారు అలాగే స్వీట్ హౌజులు సైతం కొనుగోలుదారులతో సందడిగా మారింది. చక్కెర ధరలు పెరిగడంవల్ల స్వీట్ల ధరలు మరింత ప్రియంగా మారాయి. అయినా కొనుగోలుదారులు వెనుకాడకుండా కొనుగోలు చేస్తున్నారు. పద్మశాలీలకు, వైశ్యుబ్రాహ్మణులకు ప్రత్యేక పండుగ. ఈ రాఖీ పండుగ రోజున సిరిసిల్లాలో పద్మశాలీలు వారి వృత్తికి నిదర్శనమైన చేనేత మగ్గాన్ని పురవీధుల గుండా ఊరేగించిన అనంతరం కులదైవమైన మార్కండేయుడుకి ఆ మగ్గంపై నేసిన వస్త్రాన్ని సమర్పించుకుంటారు. సిరిసిల్లలో పద్మ బ్రాహ్మణులుగా పేరుగాంచిన పద్మశాలీలకు ప్రత్యేక పండుగ కొనసాగుతుంది. ఈరోజే జంధ్యం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ధరిస్తుంటారు. ఆలయాల్లో ఉచిత జంధ్య వితరణ సిరిసిల్లలోని స్థానిక మార్కండేయ దేవాలయంలో ,ఇతర వివిధ వాడల్లో ఉన్నటువంటి దేవాలయాల్లో ఉచిత సామూహిక పూజలు కొనసాగించి, పద్మ బ్రాహ్మణుల





వేదమంత్రోచ్ఛారణల మధ్య జంధ్యాన్ని ధరిస్తుంటారు. ఈ పండుగ రోజు ప్రతి ఇల్లు పండుగ వాతావరణాన్ని నెలకొంటుంది. తీపి పిండివంటలతోనూ, అన్నాచెల్లెళ్లు, ఆడపడుచులతో ఇల్లంతా కలకలలాడుతుంది. ప్రయాణ ప్రాంగణాల్లో ప్రయాణికుల సందడి సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు ఒక రోజు ముందుగానే వారి వారి గమ్యస్థానాలకు చేరుకుంటారు. గత రెండు మూడు రోజుల నుండి ప్రయాణ ప్రాంగణాలన్నీ ప్రయాణికులతో క్రిక్కిరిసిపోయాయి.

# రేషన్ కార్డుపై మోదీ ఫోటో వివాదం

రుద్రంగి, ఆగస్టు 27 (జనం సాక్షి) :రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది .వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుండగా,బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవతుల వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. రేషన్ కార్డుపై భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని ఎందుకు ముద్రించలేదని ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వివరణ ఇస్తూ.. రాష్టం నుండి జీఎస్టీ పన్నుల రూపేణా అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ మొత్తంలో నిధులు కేంద్రానికి వెళ్తున్నాయని, దానికి తగ్గట్టుగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని,



దానిపై కేంద్రాన్ని నిలదీయాలని అన్నారుకేంద్ర నిధులతో ఇస్తున్న బియ్యానికి రేషన్ కార్డుపై ప్రధాని మోదీ చిత్రపటాన్ని తప్పనిసరిగా ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ కాసోజు వంశీ, గెంటే మల్లయ్య, నేవూరి కిషన్, పండుగ గంగాధర్, అక్కినపల్లి నరసయ్య, బల్గం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థులకు ఈ కేవైసీ చేసిన రేషన్ డీలర్ దర్శనం

**సిరికొండ ఆగస్టు 27:(జనం సాక్షి ):**సిరికొండ మండలం పోతునూరు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ దర్శనం బాలయ్య మానవతా దృక్పథంతో సేవాభావాన్ని చాటుకున్నారు. తన కుమార్తె చదువుతున్న గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులకు రేషన్ కార్డు ఈ-కేవైసీ పూర్తి కాలేదని తెలుసుకున్న ఆయన స్వయంగా పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బయటకు వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవడం ఇబ్బందిగా మారుతుందనే ఉద్దేశంతో బాలయ్య పాఠశాలకే వెళ్లి సేవలు అందించారు. విద్యార్థుల వివరాలను పరిశీలించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయడంలో సహకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల




ప్రయోజనాలు అర్హులైన ప్రతి విద్యార్థికి అందేలా చూడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు బాలయ్య తెలిపారు. రేషన్ డీలర్‌గా తన బాధ్యతను కేవలం రేషన్ పంపిణీకే పరిమితం చేయకుండా, అవసరమైన వారికి ప్రభుత్వ సేవలు అందేలా సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఈ-కేవైసీ చేయడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు బాలయ్యను అభినందించారు. విద్యార్థుల కోసం స్వయంగా పాఠశాలకు వెళ్లి సేవలు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# చరిత్ర తిరగరాసిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ

**- సమ్మె నోటీసు ప్రభావంతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం..**

**- ఏఐటీయూసీ ఒత్తిడితో కార్మికుల పలు కీలక డిమాండ్లపై అంగీకారం ? కీలక ఒప్పందాలు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాటం మరో కీలక విజయాన్ని సాధించింది. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 8న ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసుపై యాజమాన్యంతో పలుమార్లు ఆర్ఎల్సీ సమక్షంలో చర్చలు జరిగాయి. ఈ చర్చల అనంతరం గురువారం జరిగిన కీలక చర్చల్లో సింగరేణి యాజమాన్యం పలు ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పలు కీలక ఒప్పందాలకు అంగీకరించింది.

కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ఏఐటీయూసీ కొనసాగించిన ఒత్తిడి, పోరాటం ఫలితంగానే యాజమాన్యం దిగివచ్చి ఈ నిర్ణయాలు తీసుకుందని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.

ప్రధానంగా కుదిరిన కీలక ఒప్పందాలు

పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యం భరించేందుకు అంగీకారం

కోల్ ఇండియాలో అమలవుతున్న విధానానికి అనుగుణంగా సింగరేణి కార్మికులకు లభించే అలవెన్సులు, పెర్క్స్‌పై విధించే ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యం చెల్లించే విధంగా అంగీకరించింది. ఇది సింగరేణి కార్మికులకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూర్చే నిర్ణయంగా ఏఐటీయూసీ పేర్కొంది.

సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి ?20 లక్షలు

సర్వీసులో ఉండగానే సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి ?20 లక్షలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకోవడం సింగరేణి చరిత్రలో ఒక ముఖ్యమైన పరిణామమని యూనియన్ పేర్కొంది.

ప్రతి నెల మెడికల్ బోర్డు

కార్మికుల మెడికల్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించింది.

**2025-26 వాస్తవ లాభాల ప్రకటన**

2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను దసరాలోపు ప్రకటించేందుకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు తీసుకుని చర్యలు చేపడతామని యాజమాన్యం తెలిపింది.

ట్రాన్స్‌ఫర్లలో మూడు సంవత్సరాల నిబంధన తొలగింపు

ట్రాన్స్‌ఫర్లకు సంబంధించి అమలులో ఉన్న మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధనను తొలగించి, ఖాళీల ఆధారంగా ఒక సంవత్సరం నిబంధనతో ట్రాన్స్‌ఫర్లు చేపట్టేందుకు యాజమాన్యం అంగీకరించింది.

సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ఓవర్మెన్ ప్రమోషన్లు

మైనింగ్ స్టాఫ్‌లో సీనియర్ ఓూలుగా పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు సకాలంలో ఓవర్మెన్ ప్రమోషన్లు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించింది.

**మారుపేర్ల సమస్యకు కమిటీ**

మారుపేర్లకు సంబంధించిన సమస్యపై ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ కమిటీ ఏర్పాటు చేసినట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కమిటీలో యూనియన్ సంఘాలకు కూడా భాగస్వామ్యం కల్పించినట్లు వెల్లడించింది.

హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి



సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసే అంశంపై యాజమాన్యం అంగీకారం తెలిపింది.

**22 ఏళ్లుగా మారని మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు**

దాదాపు 22 సంవత్సరాలుగా మార్పులేని మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సవరించేందుకు యాజమాన్యం అంగీకరించింది.

దిగిపోయిన కార్మికులకు వారం రోజుల చికిత్స

సర్వీసు నుంచి దిగిపోయిన కార్మికులకు ఓపీ సేవలతో పాటు వారం రోజుల వరకు చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి యాజమాన్యం అంగీకరించింది.

**సింగరేణి విద్యాసంస్థల్లో సీబీఎస్సీ సిలబస్**

సింగరేణి పరిధిలోని విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో సిలబస్ అమలు చేసే అంశంపై యాజమాన్యం సానుకూలంగా స్పందించింది.

భద్రతా సామగ్రి సకాలంలో అందుబాటులోకి

గనుల్లో కార్మికుల భద్రతకు సంబంధించిన అవసరమైన సేఫ్టీ మెటీరియల్‌ను సకాలంలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపింది.

మందమరి-క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో 9% హెచ్ఆర్ఏ

మందమరి-క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు 9 శాతం హెచ్ ఆర్ ఎఅందించే అంశంపై యాజమాన్యం అంగీకరించింది.

**డిస్మిస్ కార్మికుల పెండింగ్ కేసుల పరిష్కారం**

నాగాల కింద కింద సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న డిస్మిస్ కేసులను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించింది. హెచ్ పి సి కమిటీ ద్వారా ఇవ్వటానికి అంగీకరించారు ,మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ సర్ఫేస్ ఉద్యోగాలు

మెకానికల్, ఎలక్ట్రికల్, అండర్‌గ్రౌండ్ మైనింగ్ స్టాఫ్‌లో జనరల్ అసిస్టెంట్‌గా ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిశీలించి, అర్హతలకు అనుగుణంగా సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపింది.

**కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ వైద్యం**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఇూఎ వైద్య సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం అంగీకరించింది.

**డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్ కేసుల పరిష్కారం**

పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల కేసులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపింది.

ఉద్యోగులకు ఈవెనింగ్ కాలేజీలకు ఎన్ఓసీలు

సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు సాంకేతిక విద్యను కొనసాగించేందుకు ఈవెనింగ్ కాలేజీల్లో చదువుకోవడానికి అవసరమైన ఎన్ఓసిలు జారీ చేసేందుకు యాజమాన్యం అంగీకరించింది.

**ఖాళీ పోస్టుల భర్తీ**

సింగరేణిలో ఖాళీగా ఉన్న క్లారికల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, పారామెడికల్, ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డులు, ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు, మెకానికల్ సూపర్వైజర్లు తదితర పోస్టుల భర్తీకి చర్యలు తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించింది.

**క్యాడర్ స్కీమ్ సమస్యల పరిష్కారం**

ఈ పి ఫిట్టర్లు, ఎస్ డి ఎల్ ఆపరేటర్లు , సర్వేయర్లు, తదితర క్యాడర్ స్కీమ్‌కు సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని యాజమాన్యం తెలిపింది.

**149 మంది మెడికల్ ఫిట్ డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు**

మెడికల్ ఫిట్ అయినప్పటికీ పెండింగ్‌లో ఉన్న 149 మంది డిపెండెంట్లకు నెల రోజుల్లోపు ఆఫీస్ ఆర్డర్లు జారీ చేసేందుకు యాజమాన్యం అంగీకరించింది.

**సొంత ఇంటి పథకం ?**

కార్మికులకు సొంత ఇంటి పథకం

అమలుకు ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపింది. ఇతర ప్రభుత్వ రంగ సంస్థలో ఉన్న మాదిరిగా చేయుటకు అంగీకరించారు, చట్టబద్ధంగా జరిగిన సమ్మెలో కాంటాక్ట్ కార్మికులు పాల్గొంటే వారికి నో వర్క్ నో పే అమలు చేస్తారు. వీరికి ఫైన్లు వర్తించవు..

ఏఐటీయూసీ పోరాటానికి చారిత్రాత్మక విజయం

కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు, ఆర్ఎల్సీ సమక్షంలో జరిగిన చర్చలు, యాజమాన్యంపై కొనసాగించిన నిరంతర ఒత్తిడి ఫలితంగానే పలు కీలక అంశాలపై యాజమాన్యం అంగీకారానికి వచ్చిందని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.

పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్, సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి ?20 లక్షలు, మెడికల్ బోర్డు ప్రతి నెల నిర్వహణ, లాభాల ప్రకటన, ట్రాన్స్‌ఫర్ నిబంధనల మార్పు, ప్రమోషన్లు, వైద్య సదుపాయాలు, ఖాళీ పోస్టుల భర్తీ, డిపెండెంట్ ఉద్యోగాలు తదితర అనేక కీలక సమస్యలపై సాధించిన ఈ అంగీకారాలు సింగరేణి కార్మికుల పోరాట చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి అని వారు పేర్కొన్నారు.

**కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం కొనసాగుతుంది..**

కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం ? హక్కుల సాధనే ఏఐటీయూసీ ధ్యేయం.

ఈ చర్చల్లో ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య,వై వి.రావు,కందికట్ల వీరభద్రయ్య, మడ్డి ఎల్లయ్య, ముస్కే సమ్మయ్య,యాజమాన్యం తరుపున డైరెక్టర్ పా గౌతం పోట్రూ ,జిఎం పర్సనల్ కిరణ్ కుమార్,అజయ్,జిఎం ఏం ఎస్ రవి,డిజిఎం రాజగోపాల్,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ ఎల్ సి సమక్షంలో అగ్రిమెంట్లు చేసుకున్న యాజమాన్యం మరియు గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి.



## మార్కెట్ వ్యవసాయ ఎరువుల భవనం ప్రారంభోత్సవం

**కథలాపూర్ ఆగస్టు 27 (జనంసాక్షి)**

కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ సంఘం లి భూషణ్ రావు పేట వారి ఆధ్వర్యంలో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాము ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కుపేడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సర్పంచ్ సాంబ నవీన్ గ్రామ పాలకవర్గం మరియు పాలకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండలంలోని సర్పంచులు మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేలం పాట



**ఎడపల్లి, ఆగస్టు 27 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో లడ్డు పులిహోర, కొబ్బరి కాయ, నవధాన్యాలు అమ్ముకొనుటకు సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో,దేవాదాయ ధర్మా య శాఖ అధికారులు వేలం పాట నిర్వహించారు. వచ్చే అక్టోబర్ 10 వ తేదీన శనివారం అమావాస్య వస్తున్నందున భక్తుల కోసం, పూజ సామాగ్రి, లడ్డు పులిహోర, కొబ్బరికాయ నవధాన్యాలు, సైకిల్ స్టాండ్ కు వేలం పాట నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి గింజుపల్లి వేణు తెలిపారు. లడ్డు,పులి హోర విక్రయించుకునేందుకు నిజామాబాద్ కు చెందిన జి.సురేష్ అనే వ్యాపారి వేలం పాటలో పాల్గొని 47 వేల రూపాయలకు దక్కించుకున్నారని,అలాగే కొబ్బరికాయ, నవధాన్యాలు విక్రయించుకునేందుకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఏ.సిద్దు అనే వ్యాపారి వేలంపాట పాల్గొని 55 వేల రూపాయలకు దక్కించుచకోగా, సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు జాన్కంపేట్ కు చెందిన సుమన్ 10 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారని ఈవో వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిలుక రవి, జిల్లా ఎండోమెంట్ ఇన్స్ స్పెక్టర్ సుజాత రెడ్డి,,డైరెక్టర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై కూలిన భారీ వృక్షం

**- స్థానిక సర్పంచ్ దేవమ్మ చొరవతో సమస్య పరిష్కారం**

**రామడుగు(జనంసాక్షి):**

కరీంనగర్ జగిత్యాల జాతీయ ప్రధాన రహదారిపై భారీ వృక్షం అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో ట్రాఫిక్ జామ్ అయి, కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిగంటసేపు ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. వెంటనే స్థానిక సర్పంచ్ ఎలకపల్లి దేవమ్మ, పాలకవర్గ సభ్యులు, పోలీసులు, కూలిన భారీ వృక్షాన్ని జెసిబి సాయంతో తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసారు.దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.సమయస్ఫూర్తితో యుద్ధప్రాతిపదికన రహదారిపై కూలిన భారీ వృక్షాన్ని తొలిగించిన సర్పంచ్, వార్డు సభ్యులకు, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎల్కపెల్లి లచ్చయ్య ఉన్నారు.





## వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు:ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక ఆగస్టు 27 (జనంసాక్షి)**

వీణవంక పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా రక్షా బంధన్ వేడుకలను ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల,పోలీస్ సిబ్బంది పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపారు.మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు.ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ:రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ,ఆత్మీయతకు ప్రతీక అని అన్నారు.సమాజంలో మహిళలు, బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత,రక్షణకు వీణవంక పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రతి ఒక్కరూ సోదరభావంతో, సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, మహిళ పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన: డైరెక్టర్ ఆపరేషన్స్

**రామగిరి జనంసాక్షి :**



నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎల్.వి.సూర్య నారాయణ అన్నారు.వారు గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లాడుతూ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పూర్తి చేసినందుకు గాను అందులో భాగస్వాములు అయిన వారికి అభినందనలు తెలిపారు. 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. భద్రత తో నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ పనులను పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారితో పాటు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏరియా ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

**ముత్తారం ఆగస్టు 27(జనంసాక్షి):**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కుల రమేష్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం పరామర్శించారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రమేష్ నివాసానికి వెళ్లిన సదానందం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బోలినేని బుచ్చంరావు, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ అల్లం నిర్మల పాపయ్య, ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు కోల విజయ్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు అమ్ము రవి, మాజీ ఉపసర్పంచ్ కలవేన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుము సమ్మయ్య, అల్లం సంపత్, డాక్టర్ చారి, గుడి కొండాల్‌రెడ్డి, మూడేళ్ల మధుకర్, మచ్చ్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక4.వీణవంక లో మహిళ సమైక్య భవనానికి భూమి విరాళం ఇచ్చిన దాత: రాయిశెట్టి మల్లయ్య

**వీణవంక ఆగస్టు27 (జనం సాక్షి)**



వీణవంక మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనానికి భూమి విరాళంగా ఇచ్చిన రాయిశెట్టి మల్లయ్య బుచ్చమ్మ వారి వంశీయులు వారసులు,మండల కేంద్రంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమి లేకపోవడంతో గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్,పాలకవర్గం సభ్యులు సమస్యను వారి కుటుంబ సభ్యులకు వివరించగా వారందరూ మాకు పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన భూమిని వారి పేరు మీద ఇవ్వడానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు.భూ దాతలు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంకు వచ్చి సర్పంచ్ తో పాటు మహిళా సంఘం సభ్యులకు అట్టి భూమిని వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా గ్రామానికి మహిళా భవన నిర్మాణానికి అందించినట్లు బాండ్ పేపర్ పై వ్రాయించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ద ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థుల ఎంపిక




**బోధన్, ఆగస్టు 27 ( జనంసాక్షి ) :**

45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు బోధన్ ద ఢిల్లీ వరల్డ్ స్కూల్ నుండి చరణ్, ఋషిక, నేత్ర శ్రీ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ కు ఎంపిక అయ్యారు. ఆగస్టు 28 నుండి ఆగస్టు 30 వరకు బిహెచ్ఇఎల్ గ్రౌండ్ జరిగే ఈ పోటీలకు హాజరు కానున్నారని స్పష్టం చేశారు. పిల్లలను ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్ అపూర్వ, డైరెక్టర్ హారిక లకు హృదయపూర్వక ధన్యవాదాలను వ్యాయామ ఉపాధ్యాయులు పత్రి సాయికుమార్ తెలిపారు.

## విజన్ హై స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు

**కొత్తపల్లి ఆగస్టు 27 (జనం సాక్షి)**



ఈ రోజు కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సోదరీమణులు అందరూ సోదరుల కోసం రాఖీ తయారు చేసుకుని స్కూల్ కు వచ్చినారు. స్కూల్లో ఏర్పాటుచేసిన రక్షాబంధన్ వేడుకలలో పాఠశాలలోని సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి, స్వీట్స్ పంపిణీ చేసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ సోదర, సోదరీమణుల అనుబంధం చాలా పవిత్రమైన బంధం ఈ బంధానికి గుర్తుగా రాఖీలు కట్టడం మన భారతీయ గొప్ప సాంప్రదాయం . ఈ సాంప్రదాయ వేడుకలు మన స్కూల్లో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉన్నది అని తెలియజేశారు . అదేవిధంగా సోదర సోదరీమణులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్ , ఇంచార్జ్ ప్రతిభ భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝాకు రాఖీ కట్టిన కందుల సంధ్యారాణి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

అన్నా?చెల్లెలు, అక్క?తమ్ముళ్ల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి అన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా కు కందుల సంధ్యారాణి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోదరభావం, పరస్పర రక్షణ, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతతో మెలగాలని, మహిళలకు భద్రత కల్పించడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని సంధ్యారాణి అన్నారు. రాఖీ పండుగ స్ఫూర్తితో సమాజంలో సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,జక్కుల పద్మ , సిలారపు కళ్యాణ్, తిరుపతి, అరవింద్, సంతోష్ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మొలంగూర్ లో డ్రైడే నిర్వహణ..

# ఉచిత వైద్య శిబిరం

### -వర్షాకాల వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన

**శంకరపట్నం ఆగస్టు27 జనం సాక్షి:**

శంకరపట్నం మండలం మొలంగూర్ ఎస్సీ కాలనీలో వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా గురువారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, గ్రామ సర్పంచ్ పూదరి రాజు, సీహెచ్ఓ సదానందం, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్ రాజు తదితరులు కాలనీలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఇంటి పరిసరాలు, ఖాళీ ప్రదేశాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు దోమలు, తోక పురుగులు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నిల్వ నీటి కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవడంతో పాటు వారానికి ఒకరోజు డ్రైడే పాటించాలని అధికారులు ప్రజలకు సూచించారు.ప్రత్యేకంగా కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారి నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తం పంపించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, స్వీయ వైద్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటించాలని డాక్టర్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్ప్రే వర్కర్లు వెంకటేష్, రాజ్ కుమార్, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం నరసమ్మ, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజీఈ జెఏసి ఆధ్వర్యంలో పెద్దపల్లిలో మహా ధర్నా

## - ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం

## - టి జి ఈ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్



**పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టి జి ఈ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని( ఐ డి ఓ సి) గేట్ వద్ద నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు తరలివచ్చి ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఉదయం నుంచే ఉద్యమ ప్రాంగణం నినాదాలతో హోరెత్తగా, జానపద కళాకారుల బృందాలు తమ అద్భుత ప్రదర్శనలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసే జానపద గీతాలు, ఉద్యమ పాటలు, నృత్య ప్రదర్శనలతో ఐడీఓసీ ప్రాంగణం ఉద్యమోత్సాహంతో మార్మోగింది. కళాకారుల ప్రతి పాట ఉద్యోగుల ఐక్యతను, పోరాట స్ఫూర్తిని మరింత బలోపేతం చేసింది. ఈ సందర్భంగా చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు డి ఎలు విడుదల, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల సమర్థవంతమైన అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, జిఓ-25 సవరణ, జిఓ-190 అమలు వంటి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యమం ఎవరికీ వ్యతిరేకం కాదని, ఉద్యోగుల హక్కుల సాధన కోసమేనని స్పష్టం చేశారు. ఈరోజు ప్రదర్శించిన ఐక్యత సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం, అలాగే రాష్ట్రవ్యాప్త తదుపరి ఉద్యమ కార్యక్రమాలకు మరింత బలాన్నిస్తుందని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ, ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఉద్యోగులు అన్ని వర్గాలుగా ఒకే వేదికపై నిలబడి ఈ మహా ధర్నాను విజయవంతం చేయడం ఉద్యమ చరిత్రలో ఒక విశేష ఘట్టమన్నారు. టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రత్యేక భూమిక పోషిస్తూ, ధర్నాకి వెన్నుముకగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు సందీప్ రావు, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, రాజారత్నం, సౌమ్య, అంజయ్య, నిశాంత్ రావు, శిల్ప, స్వప్న, శివ, శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి గండు సురేష్, కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, గోడిశాల శ్రీనివాస్, సాజిద్ అలీ, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సభ్యులు కంపెల్లి రమేష్, సురేష్, ఎంపీడీఓ సంఘం జిల్లా అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, పెన్షనర్స్ సంఘం కార్యదర్శి రాజంరాజు, వక్త తూము నర్సయ్య, జిహెచ్ఎం అధ్యక్ష, కార్యదర్శులు జింక మల్లేశం, సురేందర్, పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు జి కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కే కుమారస్వామి, కాంపెల్లి లక్ష్మణ్, ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ సంతోష్, ఎం సతీష్, డిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్ కిషన్ రావు, సంతోష్ రెడ్డి, టి ఆర్ టి ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జి శ్రీనివాస్, కే సంతోష్ కుమార్, టిపిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పరుశరాములు, టి పి టి యు రాష్ట్ర బాధ్యులు సారయ్య, మహేందర్, ఆర్ యు పి పి అధ్యక్ష, కార్యదర్శులు సత్తు కనకయ్య, సమీ ఉల్లా ఖాన్, టి ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు ఏ రవి, బి కిషోర్, పి ఈ టి ఏ అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్, డి రమేష్, బి టి ఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్, ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు రవీంద్రచారి, నరేష్, సమర్ సేన్, మధుబాబు, టీఎన్జీఓస్ గ్రామీణ సంఘం, కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి సరిత, మంథని సంఘం అధ్యక్షులు నూకల శంకర్, కార్యదర్శి పవన్ రావు మరియు వారి సంఘ సభ్యులు, పీఏఓ ఫోరం ప్రతినిధులు మహేందర్ రెడ్డి, ఉస్మాన్, రామ్ కుమార్, ట్రెజరీ ఫోరం ప్రతినిధులు సంతోష్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, స్వప్న కుమారి, మనెమ్మ, రవి, దివ్య, శ్యాం కుమార్, హాస్టల్ వార్డెన్ ఫోరమ్ అధ్యక్షులు బొప్పు రమేష్, కార్యదర్శి వెంకట స్వామి, మెడికల్ ఫోరం ప్రతినిధులు వీరగోని శ్రీనివాస్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజేశం, మధు, శ్రీనివాసులు, పంచాయత్ సెక్రటరీ ఫోరమ్ సంతోష్, నిశాంత్ రావు, వెటరినరీ ప్రతినిధులు అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాదిక్,ఉద్యోగులు మధులిక, రీటా కుమారి, స్వాతి, స్నేహ,మంగ ,అంగన్వాడీ టీచర్స్ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు రేవంత్ రెడ్డి బంగారు బాటలు.ఆర్థిక భరోసా

## - ఉచిత షూ పంపిణీ చేసిన కౌన్సిలర్ చింతల రాజు

**సుల్తానాబాద్,ఆగస్టు 27(జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని, ఆర్థికంగా భరోసా ఇస్తూ అండగా ఉంటుందని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు అన్నారు. గురువారం 8వ వార్డు ప్రభుత్వ పాఠశాల అశోక్ నగర్ లో ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందించిన షూ లను ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ చింతల రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న లక్ష్యంతో వారికి భరోసాగా షూ లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని చింతల రాజు కోరారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుటకు తోడ్పాటు అందిస్తున్నందుకు ప్రభుత్వానికి చింతల రాజు కృతజ్ఞతలు తెలిపారు.





# ఓట్ల తొలగింపు సవరణపై ఎనిమిదవ వార్డులో గ్రామసభ

## - హాజరైన కౌన్సిలర్ చింతల రాజు

సుల్తానాబాద్,ఆగస్టు 27(జనంసాక్షి) : ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా రెండు ఓట్లున్న ఓట్ల తొలగింపు తో పాటు మరణించిన వారి ఓట్లు తీసివేసే ప్రక్రియలో భాగంగా గురువారం 8వ వార్డులో గ్రామసభ నిర్వహించి ముఖ్య అతిథిగా హాజరైన వార్డ్ కౌన్సిలర్ చింతల రాజు,ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఎస్ ఐ ఆర్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును లిస్టులో పరిశీలించుకోవాలని సూచించారు. ఓట్ల ఓటర్,లిస్టులో ఓటు హక్కు లేనియెడల బిఎల్ఓలను సంప్రదించాలని సూచించారు.ఓటర్ లిస్టులో తప్పు ఒప్పులు ఉంటే సవరించుకోవాలని తెలిపారు.ఆర్ పి రమ ఇంటి ముందు చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ శ్రీలత, ఆర్ పి రమ,చిలుక రాజేశం,ముంతాజ్,పానేటి నరసయ్య, దామోదర్, ధర్మయ్య, భీమయ్య,శివ,వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ చింతల రాజు విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన షూ లను పంపిణీ చేశారు.

# ఆరవ వార్డులో గ్రామసభ. ఓటర్ సవరణపై అవగాహన సదస్సు

**సుల్తానాబాద్,ఆగస్టు 27(జనంసాక్షి) :** ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి కావడంతో ఓటర్ తుది జాబితా పబ్లిష్ చేయడంతో మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సభ నిర్వహించి ఓటరు తుది జాబితాను పరిశీలించారు. బి ఎల్ ఓ సరోజిని సి ఎ అంజలి తదితరులు హాజరై తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఓటరు జాబితా లో రెండు ఓట్లు మరణించిన వారి ఓట్లు తొలగిపోయి అర్హులైన ఓటర్ జాబితాను ఆరవ వార్డులోని ప్రజలందరూ తమ ఓటు హక్కు జాబితాలో పరిశీలించుకోవాలని వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ సూచించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మాట్లాడుతూ, ఓటరు సవరణ కార్యక్రమం తో పాటు ఎవరైనా ఓటు హక్కు కోల్పోతే, ఓటరు జాబితాలో తప్పులుంటే సవరించుకోవడానికి



బిఎల్ఓకు సమాచారం అందించాలని కోరారు.ఆరవ వార్డులో ఒక్క ఓటు మిస్ కాకుండా అర్హులైన వారందరి ఓట్లు ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిపిఓ మహేందర్ రెడ్డి, నాయకులు న్యాతరి దేవేందర్, ఆరెపల్లి కిరణ్ ఆరెపల్లి హేమన్ రాజ్, కొండ్ర ప్రణయ్, కొండ్ర వినయ్, మామిడిపల్లి శ్రీకాంత్,స్టాలిన్,కోట రాకేష్,వసంత్,బి ఎల్ ఓ సరోజిని,సీఏ అంజలి,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన

**సుల్తానాబాద్,ఆగస్టు 27 (జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు.





## నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు

పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :
ఓదెల మండలం మడక గ్రామంలో,ఎలిగేడు మండలం లాలపల్లి, ధూళికట్ట, పెద్దపల్లి మండలం కురుమపల్లె, గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.5 లక్షల నిధుల మంజూరుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లను" బుధవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలో పలు వివాహ శుభాకార్యాలల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు,సింగిల్ విండో చైర్మన్లు,మండల పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో జ్యూస్ పంపిణీ



పెద్దపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి) :
జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో మైనార్టీలు నిర్వహించిన ర్యాలీ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జ్యూస్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.హిందూ, ముస్లిం సోదరులంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నారని తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న ఈ ఐకమత్యం, సోదరభావం ఇలాగే కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, మెహరాజ్,కొలిపాక కృష్ణ,షఫీ,కుక్క అశోక్,నూనె వెంకటేష్, వేల్పుల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

### నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీమున్సిపల్ చైర్ పర్సన్.డాక్టర్ మమత రెడ్డి,ట్రినిటీ విద్యాసంస్థలు చైర్పర్సన్ దాసరి ప్రశాంత్ రెడ్డి



పెద్దపల్లి,ఆగస్టు 27 (జనంసాక్షి)
పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ సర్పంచ్ ఆకుల సువర్ణ-శ్రీనివాస్ గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకకు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ లిదాసరిలి లిప్రశాంత్ రెడ్డి హాజరై సర్పంచ్ దంపతులకు/కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు.వారి వెంట మాజీ సర్పంచ్ ఆరేపల్లి వెంకట్రావ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతిరావు, వేణుగోపాలరావు,వార్డు సభ్యులు వేల్పుల సంతోష్ రావు,శ్రీనాథ్,సంతోష్,బుర్ర సందీప్,సాయి నాయకులు ఉన్నారు.

### వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

**- స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పాలకవర్గం**



పెద్దపల్లి,ఆగస్టు 27 (జనంసాక్షి)
పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామం లో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.అలాగే గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ మేకల కుమార్,వార్డు సభ్యులు సెక్రెటరీ సిఏలు ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



## కుర్మపల్లి లో 15.పదిహేను లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

పెద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి) :
పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం గుడిసే లేని తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ప్రభుత్వవిప్ పెద్దపల్లిశాసనసభ్యులు.చింతకుంట విజయరమణరావు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రె లక్ష్మి-రాయ లింగు యాదవ్,ఉప సర్పంచ్ బీటి అశోక్,పాలకవర్గం,మాజీ సర్పంచ్ బాపన్న,పలువురు నాయకులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ - పీజీ కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ -పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు మరియు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ సార్ కి, మరియు ప్రిన్సిపాల్ రవీందర్ కి సోదరా భావంతో రాఖీని కట్టి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష, అనే నినాదంతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారదా మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది ఒక రక్షణ బంధమని ఇది ఒక అన్నా చెల్లి, అక్క తమ్ముడి మధ్య జరిగే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని,ప్రతి ఒక్కరు సోదర భావంతో ఉండాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు శారద, ఆమని,రవళి,శ్రీవిద్య,సరస్వతి,లీన మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## రోస్టర్ విధానాన్ని సవరించాలి

పెద్దపల్లి రూరల్,ఆగస్టు 27(జనంసాక్షి) : విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 31న చేపట్టనున్న చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జైతెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నల్లాల కనకరాజు పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ముట్టడి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాలలకు విద్య, ఉద్యోగ రంగాల్లో రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. రోస్టర్‌లో 22వ స్థానం మహిళలకు, 46వ స్థానం పురుషులకు కేటాయించడం వల్ల అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. రోస్టర్‌ను వెంటనే సవరించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,కరీంనగర్ నగర అధ్యక్షులు మద్దెల రాజేందర్, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ లింగం కుమార్, రాష్ట్ర నాయకులు గూళ్ళ రాజు, కోదాటి రాజకొమురయ్య, కుంచం మల్లయ్య, కట్టెకోల మధు, మట్ట రాజయ్య, కాసర్ల సాంబశివ రావు, పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి గొర్రె జితేందర్, నాయకులు ఎర్ర రాజయ్య, మద్దెల శ్రీను, బండ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో ఓట్ల సవరణలపై గ్రామసభలు



సుల్తానాబాద్,ఆగస్టు 27(జనంసాక్షి) : ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి అనంతరం ఓటర్ల జాబితా ప్రచురించడంతో, గురువారం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు, 11వ వార్డులలో గ్రామ సభలను ఏర్పాటు చేసి కొత్త ఓట్ల నమోదు విధానంతో పాటు పేర్ల సవరణ, మరణించిన వారి ఓట్ల తొలగింపు, వంటి వివిధ అంశాలపై వార్డు కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్ కల్వల శంకరమ్మ ఓదెలు పలు సూచనలు చేశారు. ఎస్ ఐ ఆర్ ముగిసిన తర్వాత దరఖాస్తు చేసుకున్న ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో తమ పేర్లను నమోదు అయినవా లేవా తెలుసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఓటరు నమోదులో ఏమైనా సవరణలు ఉంటే బిఎల్ఓ ల దృష్టికి తీసుకువెళ్లాలని సమావేశాలలో సూచించారు. ఎలక్షన్ కార్డు ఆధారంగా గతంలో ఏమైనా తప్పుగా నమోదైతే వెంటనే కొత్త అడ్రస్సు తో పాటు తప్పులను సవరించుకోవడానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్ ఐ మహేష్, బి ఎల్ ఓ అరుణ, బిల్ కలెక్టర్ న్యాతరి రాజకుమార్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో రైతులకు అధిక లాభాలు

**- పంటల నమోదు తప్పకుండా చేసుకోవాలి - మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము**

పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :
పెద్దపల్లి మండలం లోని గౌరెడ్డిపేట, ముత్తారం, హన్మతునిపేట, రంగంపల్లి, చీకురాయి శివార్లలోని కూరగాయ, బొప్పాయి, నిమ్మ, పసుపు, పూల తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము పరిశీలించారు., ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి, పత్తి, మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు,పామాయిల్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఉద్యాన పంటలైన పామాయిల్ కు, కూరగాయల పంటలకు, బిందు సేద్య పరికరాలు రాయితీపై అందుబాటులో ఉన్నాయి కూరగాయలకు ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు. ఇప్పుడు డ్రిప్, స్ప్రింకలర్ సబ్సిడీ లకి సంబందించి రైతులనుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్దతిలో సాగు చేయాలన్నారు.వారితో పాటు ఉద్యానవన రైతులు కందుల రాహుల్ రెడ్డి, కీసర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.





## రొంపికుంటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కమాన్ పూర్, ఆగస్టు 27, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ చేతుల మీద లబ్ధిదారులకు గురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ప్రజా పాలన పూర్తిగా జనహితంగా ఉందని రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు యుద్ధప్రాతిపదికన అందించారని అలాగే నూతన టెక్నాలజీ తో స్మార్ట్ రేషన్ కార్డుల సౌకర్యం కూడా కల్పించిందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యం శ్యాంసుందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు కుందారపు బాపు, కమ్మగోని మల్లయ్య, కటకం నారాయణ, గుమ్మడి సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ సాగు పై రైతులు దృష్టి సారించాలి

### - మంథని ఏడిఏ అంజని

**కమాన్ పూర్, ఆగస్టు 27, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం రైతువేదికలో సేంద్రియ వ్యవసాయ సాగు విధానం, నానో ఎరువుల వాడకం , పెరటి తోటల పెంపకం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మంథని అంజని మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పెరటి తోటల పెంపకం వలన సమతుల్య ఆహారం ప్రజలకు అందుతుందని కావున రైతు సోదరులు ఇంటి వెనకాల ప్రాంతాలలో తప్పకుండా కూరగాయల సాగు పండ్ల సాగు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి కమాన్పూర్ రామకృష్ణ మాట్లాడుతూ.. నానో ఎరువుల యొక్క ప్రాధాన్యతను సమర్థవంతంగా వినియోగించవలసిన సందర్భాలను వివరించడం జరిగింది. జీవన ఎరువుల వాడకం గురించి, వినియోగించు విధానం తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పది వేల ఆర్థిక సహాయం అందజేత..

### చింతల శ్యాంసుందర్ రెడ్డి..

**వీణవంక ఆగస్టు 27(జనంసాక్షి)**

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన కల్వల రాజ్ కుమార్ నూతన గృహాలకు పెయింట్ వేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఉపాధిలో భాగంగా పెయింటింగ్ వేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ప్రమాదంలో షాక్ తగిలి తన రెండు కాళ్ళు,ఒక చేయి తొలగించడం జరిగింది.అతనికి భార్య తిరుమల,ఇద్దరు కూతుర్లు కళ్యాణి,కావ్య ఉన్నారు.వారి కుటుంబానికి తోచిన ఆర్థిక సహాయం చేద్దామనే ఆలోచనతో చింతల నిర్మల– శ్యామ్ సుందర్ రెడ్డి,వారి చిన్న కుమారుడు మదన్ మోహన్ రెడ్డి, (యు ఎస్ ఏ )కి ఇట్టి విషయం తెలుపగా వెంటనే10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించడం జరిగింది.ప్రతి సంవత్సరం పిల్లలకు చదువు కొరకు 5000 వేల రూపాయలు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గుండేటి మౌనిక,కాంగ్రెస్ నాయకులు గుండేటి కిష్టయ్య,తాళ్లపెల్లి తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.



## రక్షాబంధన్ వేడుకల్లో

## సోదరభావం పెంపొందించాలి

**గోదావరిఖని, జనంసాక్షి ;**

రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు రాఖీలు కట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు."నీవు నాకు రక్ష ? నేను నీకు రక్ష ? మనమందరం దేశానికి రక్ష" అనే నినాద స్ఫూర్తితో విద్యార్థుల్లో పరస్పర సోదరభావం, ఐక్యత, దేశభక్తి భావాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పిల్లలంతా పరస్పరం ఆప్యాయతతో, సోదరభావంతో మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మచ విశ్వాస్, జనగామ మండల కార్యదర్శి బియ్యాల మహేందర్, ఆకునూరి రమేష్, నడిగొట్టు రాజేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## రాఖీ పండుగ వేడుకల్లో

## మహిళా మోర్చా నాయకులు

**ముత్తారం ఆగస్టు 27(జనంసాక్షి):**



రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన జనగామ సుజ శ్రీ నాగ శ్రీనివాస్ బూత్ స్థాయి నుంచి మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రస్తుతం మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం ఓసీపీ -3 కృషి భవన్‌లో రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా "నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనిద్దరం కలిసి దేశానికి రక్ష"అనే నినాదంతో రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జనగామ సుజ శ్రీ నాగ శ్రీనివాస్‌తో పాటు బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొంతుపల్లిలో మందు మల్లన్న లఘు చిత్రం ప్రారంభం

**వీణవంక ఆగస్టు 27 (జనంసాక్షి)**

వీణవంక అందరికి శనార్తి మా సంతూరు కనగర్తి అంటూ అందరినీ పలుకరిస్తూ తన లఘు చిత్రాల ద్వారా నవ్విస్తూ వందకు పైగా లఘు చిత్రాలకు దర్శకత్వం వహించిన ఆర్.ఎస్.నంద ఇప్పుడు గంట సినిమా కోసం వెలిచాల లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ చిత్రానికి "మందు మల్లన్న"అని పేరు పెట్టారు.ఈ చిత్ర పూజ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఛైర్మన్ వీర్ల ప్రభాకర్ రావు,సర్పంచ్ వీర్ల నర్సింగ రావు,వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామ సర్పంచ్ బావు సంపత్ పాల్గొన్నారు. బొంతుపల్లి గ్రామంలో ఈనెల 29 నుండి నాలుగు రోజులపాటు లఘు చిత్రం షూటింగ్ తీయనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపారు.ఇందులో ఆర్.ఎస్.నంద,అంజలి,రమేష్ పయ్యావుల,పూదరి ప్రసాద్, విజయ్,పద్మ,కొల్లూరి ప్రసాద్,శ్యామ్ నటిస్తున్నారు.

కెమెరా: అకిరాజ్,ఎడిటింగ్: శ్రీనాథ్, సంగీతం: విల్సన్, కథ,కథనం ,మాటలు దర్శకత్వం: ఆర్.ఎస్.నంద ఈ చిత్రం నవ్వుతో కూడిన సామాజిక సందేశాత్మక చిత్రం అని,వచ్చే నెల సెప్టెంబర్ లో చిత్రం విడుదల చేయనున్నామని ఆర్ఎస్ నంద తెలిపారు.



## శ్రీపాద కాలనీలో రూ.28 లక్షలతో

## రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం

**మంథని, ఆగస్టు 27, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో డిఎంఎఫ్టి నిధులతో రూ. 28 లక్షల వ్యయంతో నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను చేపట్టి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో శ్రీపాద కాలనీ ప్రజలకు రాకపోకలతో పాటు పారిశుద్ధ్య పరంగా మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు నూకల కమల్, నాయకులు జంభోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, గోవిందుల రమేష్ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## వృక్షా రక్షాబంధన్

**బోధన్, ఆగస్టు 27 ( జనంసాక్షి ) :**



సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వృక్షా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటి మొక్కలను రక్షిస్తామని, మొక్కల పట్ల ప్రేమ కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు బీట ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జీవశాస్త్ర ఉపాధ్యాయులు రుద్ర సంతోష్ యాదవ్, విఠల్ కాంబ్లే సారథ్యం వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, జ్యోత్స్న, విజయలక్ష్మి, అరుణ్ కుమార్, గంధం సాయిలు, అబ్బయ్య, సుధారాణి, స్వామి, రాజ్ కుమార్, లక్ష్మి, స్వర్ణ, విక్రం, శ్రీకాంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

## ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**వేములవాడ, ఆగస్టు 27 (జనంసాక్షి):**

వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ... రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల అనురాగానికి, ప్రేమాప్యాయతలకు ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సోదరభావాన్ని, ఉన్నత మానవతా విలువలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం అలవర్చుకున్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

